జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 18 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 283 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:32 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com

## ఆధార్ డేటా సురక్షితం
### పార్లమెంటులో కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి): భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ డేటా బేస్ నుంచి ఆధార్‌కార్డు హోల్డర్ల డేటా దుర్వినియోగం జరగలేదని కేంద్రం స్పష్టంచేసింది. ఆధార్ డేటా బదిలీ, స్టోరేజీ సమయంలో అధునాతన ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నేషనల్

మిగతా1 2లో..

## కొత్త డిస్కమ్ ఏర్పాటుకు ఆమోదం
### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి): విద్యుత్‌శాఖలో మరో విద్యుత్ పంపిణీ సంస్థ డిస్కంను ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మూడో డిస్కమ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను

మిగతా 2లో..




# హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి
### ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటి సీఎం

హైదరాబాద్,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి): శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు.

రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

# ఆధారాల్లేవు..
### స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

- ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు
- తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్ఎస్ సభ్యులే
- అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు






హైదరాబాద్,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి): ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి మిగతా 12లో..

# సొంత గడ్డపై ఉన్నట్లుంది
### మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం
### సింహాల గడ్డపై అడుగిడడం.. సొంత గడ్డపై ఉన్నట్లుంది
### ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం



న్యూఢిల్లీ,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి): ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరఫున స్నేహపూర్వక సోదరభావ శుక్షాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం. ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం మిగతా 12లో..

## స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం
### హైకోర్టులో సవాల్ చేస్తాం: బిఆర్ఎస్

హైదరాబాద్, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి): ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆయన నిర్ణయంపై హైకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్ తెలిపారు. ఇది స్పీకర్ నిర్ణయం కాదని, జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నిర్ణయమని విమర్శించారు. స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఇబ్బంది పెడుతున్నారని సంజయ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నుంచి ఎప్పుడో జడ్జిమెంట్ వచ్చిందని, ఆర్డర్ కాపీ జూబ్లీహిల్స్

మిగతా 2లో..

# అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యం ఖూనీ

- ఫిరాయింపు ఎమ్మెల్యల తీర్పుపై కెటిఆర్
- రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారన్న హరీష్ రావు
- పల్లె ప్రజల్లో కేసీఆర్ సీఎం కావాలన్న ఆకాంక్ష
- సర్పంచ్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం: హరీష్ రావు



హైదరాబాద్,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి): ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ సాక్షిగా ఇవాళ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ పార్టీ నిలువునా ఖూనీ చేసిందని విమర్శించారు. దేశ అత్యున్నత మిగతా 2లో..

## ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

- టోల్ ప్లాజాలు మూసేయాలని ఆదేశం
- రాజధాని కాలుష్యంపై ఆందోళన
- 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సర్కార్ ఆదేశం


న్యూఢిల్లీ, డిసెంబర్17(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడుతోంది. స్వచ్ఛమైన గాలి లేక నరకయాతన పడుతున్నారు. బయటకు

మిగతా 12లో..

# ఢిల్లీలోనే సీఎం రేవంత్ మకాం
### అక్కడే ఉండడంతో రాజకీయంగా చర్చలు

హైదరాబాద్,డిసెంబర్17(ప్రజాజ్యోతి): తెలంగాణ సీఎం రేవంత్ హస్తినలో మూడు రోజుల నుంచి మకాం వేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళడం కొత్తకాదు, పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రుల్ని కలవడమూ కొత్త కాదు.. మరి ఇప్పుడే ఎందుకు ప్రత్యేకంగా అక్కడే ఉండిపోవడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ హైదరాబాద్ టూర్ ముగిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్ళిపోయారు. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి ఉప్పల్ స్టేడియం నుంచే నేరుగా ఢిల్లీ వెళ్ళిపోయారు. ఓట్‌చోరీ అంటూ 14న అక్కడ రామ్ లీలా మైదానంలో పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్యులతో కూడా భేటీ అయ్యారు. ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే మిగతా 2లో..





### ముగిసిన పంచాయితీ
# సమరం

- మూడు విడతల్లో ఎన్నికలు పూర్తి
- మూడో విడతలోనూ కాంగ్రెస్ ఆధిక్యం
- బలమైన ప్రతిపక్షంగా పోటీ ఇచ్చిన బిఆర్ఎస్
- 22న సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణం
- ఎన్నికలు ప్రశాంతంగా ముగించిన ఈసీ
- మూడో విడతలో పలు చోట్ల స్వల్ప ఘర్షణలు

హైదరాబాద్,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి): తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, మిగతా 2లో..



## జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్‌పై విచారణ

గడువును 19 వరకు పొడిగించిన హైకోర్టు
జనాభా సంఖ్య, మ్యాపులను డొమైన్‌లో ఉంచాలని ఆదేశం

హైదరాబాద్,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్ పక్రియపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 17తో ముగిసే అభ్యంతరాల సమర్పణ గడువును మరో రెండు రోజులు అంటే డిసెంబర్ 19 వరకు పొడిగిస్తూ

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఆందోళనకరంగా రూపాయి పతనం !

రోజురోజుకూ రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది. అదేపనిగా దిగుమతులు పెంచుకోవడం, ఎగుమతులు తగ్గడం వంటి కారణాలకు తోడు అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయి దిగజారుతోంది. ప్రపంచ మార్కెట్లో మన వస్తువుల ఉత్పత్తులు పెరిగితేనే మన విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు, రూపాయి బలపడగలదు. అయితే గత దశాబ్దకాలంతో పోలిస్తే రూపాయి విలువ వందశాతం పడిపోయింది. ఇప్పుడు డాలర్‌తో పోలిస్తే 91 రూపాయలకు చేరింది. ఇది మనకు గుదిబండగా మారినా పెద్దగా స్పందన రావడం లేదు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి యథేచ్ఛగా దిగజారుతూనే ఉంది. మంగళవారం డాలర్ మారకంలో రూపాయి విలువ మరో 15 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 90.93 వద్ద స్థిరపడింది. అంతకు ముందు ఇంట్రాడేలో 36 పైసలు క్షీణించి జీవితకాల కనిష్ఠ స్థాయి 91.14 వరకు కూడా దిగజారింది. కేవలం 10 ట్రేడింగ్ సెషన్లలోనే డాలర్ మారకం లో రూపాయి 90 నుంచి 91 స్థాయికి పడిపోయింది. కేవలం ఐదు సెషన్లలోనే 1 శాతం మేరకు నష్టపోయింది. డాలర్ బలహీనత, క్రూడాయిల్ ధరల తగ్గుదల సైతం రూపాయి పతనాన్ని నిలువరించలేకపోయాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.54 శాతం దిగజారి 59.63 డాలర్లకు దిగివచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నెలలోనే రూపాయి 92 కన్నా దిగజారవచ్చని ఫారెక్స్ ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్వీకరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదన్న వార్తలు రూపాయి మారకాన్ని ప్రభావితం చేశాయని ఫారెక్స్ ట్రేడర్లంటున్నారు. సరికొత్త ప్రతిపాదనలను భారత్ ఖరారు చేసే వరకు డీల్ నిలిచిపోయినట్టే అన్న భయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశా యి. మరోపక్క రూపాయి పతనాన్ని నిలువరించేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోవడం వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయింది. ఇదిలా ఉండగా 2027 జూన్ నాటికి రూపాయి 92-94 స్థాయికి దిగజారవచ్చని యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా అంచనా వేస్తున్నారు. అయితే రూపాయి ఎంత దిగజారినా మనం భయపడాల్సిందేమీ లేదన్నది ఆయన అభిప్రాయంగా ఉంది. మనం 68,500-69,000 కోట్ల డాలర్ల భారీ విదేశీ మారకపు నిల్వలతో అత్యంత శక్తివంతంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు రూపాయి విలువ 5.1 క్షీణించిందని కేంద్రమంత్రి పంకజ్ వెల్లడించారు. రూపాయి విలువ ఇంతగా పడిపోవడానికి వాణిజ్య లోటే కారణమని ప్రభుత్వం చెబుతోంది. రూపాయి నిరంతర పతనం అంశాన్ని కొందరు సభ్యులు రాజ్యసభలో ప్రస్తావించగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదురి ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది రూపాయి విలువను వాణిజ్య లోటు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రభావితం చేశాయని మంత్రి చెప్పారు. రూపాయి విలువ క్షీణత వల్ల ఎగుమతి రంగం పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో దిగుమతుల విలువ పెరగవచ్చని కూడా ఆయన అంగీకరించారు. రూపాయి విలువను మార్కెట్ నిర్ణయిస్తుందని, దానికి ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే రూపాయి కదలికలను ఆర్‌బీఐ నిరంతరం ట్రాక్ చేస్తున్నదని, ఆటుపోట్లు తీవ్రంగా ఉంటే అవసరమైన మేరకు జోక్యం చేసుకుంటుందని ఆయన చెప్పారు. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ మరింత క్షీణించే అవకాశం ఉందని, అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు వాదిస్తున్నారు. ఫార్వర్డ్స్ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం వల్ల సమస్య వస్తోందని, ఇంతకు ముందు రూపాయిని ఒక స్థాయికి కట్టడి చేయడం ఒక తప్పిదమని పేర్కొన్నారు. గతంలో చేసిన తప్పిదాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయని తెలిపారు. ఇకపోతే ఇటీవలి కాలంలో అమెరికా తనకు గిట్టని దేశాలపై డాలర్‌తో బాదుతోంది. రష్యా, ఇరాన్, వెనెజువెలా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించింది. డాలర్లు చిక్కకుండా చేసి, వాటి వ్యాపారాన్ని దెబ్బతీసింది. ఆ దేశాలను ప్రపంచ వాణిజ్యం నుంచి బయటికి పంపడానికి ఇదంతా చేసింది. రేపు తమకూ ఇలాంటి పరిస్థితే తలెత్తితే ఎలాగని ఇతర దేశాల్లో ఆందోళనతో కూడిన అనుమానం మొదలైంది. ఫలితంగా, డాలర్ మీద ఆధారపడటం తగ్గించి కొత్త మార్గాల్లో వాణిజ్యం చేసే ప్రయత్నం ఊపందుకొంటోంది. రష్యా కూడా చైనా, భారత్, కొన్ని ఆఫ్రికన్ దేశాల కరెన్సీలు, రూబుళ్లలో వ్యాపారం చేస్తోంది. భారత్ 30 దేశాలతో రూపాయితో జమలు, చెల్లింపులకు ఖాతాలు తెరచింది. అయితే రష్యాకు భారత్ చేసే ఎగుమతులకన్నా దిగుమతులే ఎక్కువ కావడంతో మన రూపాయలు రష్యన్ బ్యాంకుల్లో పేరుకుపోతున్నాయి. రష్యా భారత్ నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటే అవి ఖర్చుయ్యేవి. కాకపోతే, ఆ రూపాయలతో భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండటంతో, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ ఇతర దేశాలతో రూపాయలు, స్థానిక కరెన్సీల్లో వ్యాపారం మొదలుపెట్టింది. సింగపూర్, యుఏఈ, నేపాల్, భూటాన్‌లలో యూపీఐ చెల్లింపులు ఊపందుకుంటున్నాయి. ఒక్కసారిగా డాలర్లకు దూరం జరిగితే చమురు, ఇతర దిగుమతుల ధరలు పెరిగిపోయి సామాన్యులు ద్రవ్యోల్బణం బారిన పడతారు. అందుకే డాలర్ ఆధిపత్యాన్ని క్రమక్రమంగా వదిలించుకోవాలని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ కూడా బలమైన వాణిజ్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అంతకుముందే రూపాయిని బలోపేతం చేసుకుంటే మంచిది. ప్రపంచంలో ఇప్పటికీ 47శాతం లావాదేవీలకు డాలర్లనే ఉపయోగిస్తున్నారు. అందుకని, మరికొంత కాలం డాలర్ ఆధిపత్యం కొనసాగవచ్చు. ఆ తరవాత కూడా డాలర్ స్థానాన్ని ఏ ఒక్క దేశ కరెన్సీ ఆక్రమించకపోవచ్చు. స్థానిక కరెన్సీలు, డిజిటల్ కరెన్సీలు, బంగారం వాడకం పెరగవచ్చు.

# ఆధారాల్లేవు..

మొదటిపేజీ తరువాయి..

విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గురువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు. పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.



# ముగిసిన పంచాయితీ సమరం

మొదటిపేజీ తరువాయి..

ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 7 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564, భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134, ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలు పొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు పంచాయితీల్లో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది. ఉదయం 7నుంచి 1 గంటవరకు పోలింగ్ జరగగా, 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలు పెట్టారు. పలు గ్రామాల్లో ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది. మూడు దశలతో పంచాయితీ సమరం ముగిసింది. గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 22న సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణం చేస్తారు. దీంతో గ్రామాల్లో పాలన ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ పక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్, మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. గడువు ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,752 సర్పంచ్ స్థానాలకు, 28,410 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. మధ్యాహ్నం 1 గంటల వరకు 80.78శాతం పోలింగ్ నమోదయ్యింది. సర్పంచ్ ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించిన వెంటనే, తదుపరి పక్రియగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. సర్పంచ్ ఫలితం తేలిన తర్వాత, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను పూర్తి చేసారు. మెజారిటీ గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. పంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ నేపథ్యంలో పలు చోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. గ్రామాల్లో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను రానుపోను కిరాయి డబ్బులు ఇచ్చి రప్పించారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ కొనసాగింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్యూలో నిల్చున్న వారికి ఓటేసేందుకు అవకాశం కల్పించారు. కాగా, మొదటి, రెండో విడతల ఎన్నికల మాదిరిగానే మూడో విడత తెలంగాణ సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ గట్టి పోటీనిచ్చింది. బుధవారం మూడవ విడతలో భాగంగా 3,752 గ్రామ పంచాయతీలకు, 28,410 వార్డులకు పోలింగ్ జరిగింది. ఈ విడతలో సుమారు 53 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో పోలింగ్ ముగిసింది. 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలు చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా కొనసాగాయి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో స్వల్ప ఉద్రిక్తత నెలకొన్నది. పోలింగ్ బూత్‌లో ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పోలింగ్ ఏజెంట్లు పరస్పరం దాడులు చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం పోలింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్ పోలింగ్ ఏజెంట్లపై కాంగ్రెస్ పార్టీకి చెందినవారు దాడికి పాల్పడ్డారు. తమకు ఓట్లు వేయాలంటూ కాంగ్రెస్ ఏజెంట్లు పోలింగ్ బూత్‌లో ప్రచారం నిర్వహిస్తుండటంతో బీఆర్ఎస్ ఏజెంట్లు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాలు ఒకరిని ఒకరు తోసుకున్నారు. దీంతో నలుగురు గాయపడ్డారు. ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు.. గాయపడిన వారిని పరిగి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇక రంగారెడ్డి జిల్లా మంచాల మండలం అస్మత్‌పూర్‌లో ఉద్రిక్తత నెలకొన్నది. కాంగ్రెస్ అభ్యర్థి పోలింగ్ బూత్‌లో ప్రచారం నిర్వహిస్తున్నాడని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రెండు పార్టీల కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. దీంతో సర్పంచ్ అభ్యర్థి సహా పలువురు గాయపడ్డారు.పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి ఏకంగా పోలింగ్ కేంద్రం వద్ద కుర్చీ వేసుకు కూర్చున్నారు. ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తన సొంత గ్రామం దోమ మండలంలోని శివారెడ్డిపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే మొదటి రెండు దశల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల స్వగ్రామాల్లో ఓటమిని ఎదురుచూశారు. అలా తనకు కూడా కావొద్దని అనుకున్నారో ఏమో.. ఏకంగా పోలింగ్ కేంద్రం వద్ద కుర్చీ వేసుకుని కూర్చుకున్నారు. ఓటేయడానికి వెళ్లే వారిని కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలంటూ విజ్ఞప్తి చేసారు. ఎన్నికల నియమావలికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే పోలింగ్ కేంద్రం వద్ద కూర్చున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. సొంత ఊరిలో ఓడిపోతే పరువుపోతుందనే ఉద్దేశంతోనే ఆయన ఇలా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.

# ఢిల్లీలోనే సీఎం రేవంత్ మకాం


మొదటిపేజీ తరువాయి..

ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేడు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృథ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు. ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు డుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్‌ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు.

# అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యం ఖూనీ

మొదటిపేజీ తరువాయి..

న్యాయస్థానాల పైనే కాదు.. చివరికి రాజ్యాంగంపై కూడా రాహుల్ గాంధీకి ఏమాత్రం గౌరవం లేదని మరోసారి తేలిపోయిందని అన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటికి వెళ్లి మరీ సీఎం రేవంత్ పార్టీ ఫిరాయింపులకు తెరతీసిన నాటి నుంచి నేటి స్పీకర్ నిర్ణయం వరకూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అడుగడుగునా అపహాస్యం చేస్తూనే ఉందని కేటీఆర్ విమర్శించారు. అభివృద్ధి కోసం పార్టీ మారినట్టు సాక్షాత్తు ఫిరాయింపు ఎమ్మెల్యేలే అనేక సార్లు ప్రకటించినా వారిని కాపాడటం రాహుల్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని అన్నారు. కేవలం ఫోటోలకు ఫోజులిచ్చేందుకు చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని.. తండ్రి చేసిన చట్టాన్నే గౌరవించలేని అసమర్థ నాయకుడిగా రాహుల్ గాంధీ చరిత్రలో మిగిలిపోతారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెండేళ్ల పాలనా వైఫల్యాలపై పంచాయతీ ఎన్నికల్లో పల్లెపల్లెనా వెల్లువెత్తుతున్న ప్రజావ్యతిరేకతకు భయపడే కాంగ్రెస్ పార్టీ బై ఎలక్షన్స్ అంటే జంకుతోందని కేటీఆర్ అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్య తీసుకోకుండా వెనకడుగు వేయడానికి ప్రధాన కారణం ఇదేనని తెలంగాణ సమాజానికి స్పష్టంగా అర్థమైపోయిందని విమర్శించారు. గోడ దూకిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తాత్కాలికంగా కాపాడినట్టు కాంగ్రెస్ అనుకున్నా.. ప్రజాక్షేత్రంలో వారిని ఎమ్మెల్యే పదవికి అనర్హులుగా ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎప్పుడో ప్రకటించేశారని తెలిపారు. ఈ వ్యవహారంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కారని ఆరోపించారు. సేవ్ ది కానిస్టిట్యూషన్ అంటూ రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉపన్యాసాలు ఇస్తారని.. కానీ ఆచరణలో మాత్రం ఆ నినాదం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. ఆచరణలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా దెబ్బతీసిన ఈ ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశిరచిన యాంటీ-డిఫెక్షన్ నియమాలను పూర్తిగా పక్కన పెట్టి.. అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం. ఇది రాజ్యాంగాన్ని కాలరాయడమే. ఇది ఎంతో సిగ్గుచేటు. ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చ అని అన్నారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మాజీ ఎంపి వినోద్ కుమార్ అన్నారు. స్వయంగా ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పారు. కానీ ఇవాళ స్పీకర్ మాత్రం పార్టీ మారలేదు అని చెప్పడం ఎంత వరకు కరెక్ట్. 10వ షెడ్యూల్‌లో రాజ్యాంగ సవరణ చేయాలి. పార్లమెంట్‌లో వెంటనే పార్టీ ఫిరాయింపులపై ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ సీఎం కావాలని.. బీఆర్ఎస్ మళ్లీ రావాలని ప్లలె ప్రజలు తీర్పునిచ్చారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయాని తెలిపారు. సిద్దిపేట జిల్లా నాంచారుపల్లి బీజేపీ సర్పంచ్ నరసింహారెడ్డి ఇవాళ బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు హరీశ్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



పెద్దకోడూరుకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. నమ్మకానికి, విశ్వాసానికి ప్రతీక కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కపట నాటకాలకు సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టారని అన్నారు. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు.. అది సబ్‌కా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు.. పేదల పథకాలకు ఎసరుపెట్టే కటింగ్ మాస్టర్ అని విమర్శించారు. మహిళలకు రూ.55 వేలు, వృద్ధులకు రూ.44 వేలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని అన్నారు.

## ఆధార్ డేటా సురక్షితం

మొదటిపేజీ తరువాయి..

క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ పర్యవేక్షణలో ఆధార్ వ్యవస్థ సురక్షితంగా ఉందని తెలిపారు. అధునాతన భద్రతా చర్యల కారణంగా పౌరుల ఆధార్ డేటా సురక్షితంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఉడాయ్‌లో సుమారు 134 కోట్ల మంది ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 16వేల కోట్ల అథంటేకేషన్ లావాదేవీలు జరిగాయని కేంద్రమంత్రి తన సమాధానంలో వెల్లడించారు. బలమైన సాంకేతిక, సంస్థాగత భద్రతా చర్యల కారణంగా ఆధార్ డేటా సురక్షితంగా ఉందని తెలిపారు. ఆధార్ డేటా భద్రతకు ఉడాయ్.. డిఫెన్స్-ఇన్- డెప్త్ విధానాన్ని అనుసరిస్తూ బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. ఇందులో ఒక లేయర్ దెబ్బతిన్నా.. మిగిలినవి డేటాకు రక్షణ కల్పిస్తాయని చెప్పారు. ఇది ఎప్పటికప్పుడు ఆధార్ సైబర్ సెక్యూరిటీకి సంబంధించి సూచనలు చేస్తుంటుందని పేర్కొన్నారు. దీనికితోడు స్వతంత్ర ఆడిట్ ఏజెన్సీలు కూడా ఆధార్ ఎకోసిస్టమ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు.

## కొత్త డిస్కమ్ ఏర్పాటుకు ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

బుధవారం విడుదల చేసింది. వ్యవసాయానికి, పేదల గృహాలకు 200 యూనిట్లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల నిర్వహణ, అలాగే ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడం ఈ డిస్కం ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే ఉన్న తెలంగాణ సదరన్, నార్తర్న్ డిస్కమ్‌లతో పాటు ఈ కొత్త డిస్కం పనిచేయనుంది. దీనివల్ల విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్థిక స్థిరత్వం, సంక్షేమ పథకాల అమలును మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త డిస్కమ్ ఏర్పాటుపై గతంలోనే కేబినేట్‌లో నిర్ణయించారు. దీనిద్వారా విద్యుత్ వినియోగాన్ని లెక్క కట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.

## స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

మొదటిపేజీ తరువాయి..

ప్యాలెస్ నుంచి వచ్చిందని సంజయ్ విమర్శించారు. ట్రెజరీ బెంచ్‌కి టాయిలెట్ దగ్గరగా ఉంటుందని కాంగ్రెస్ వాళ్ళ పక్కన కూర్చున్నామని తమ ఎమ్మెల్యేలు చెబుతున్నారని సంజయ్ అన్నారు. 'మా వాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పునిచ్చారు. స్పీకర్ తీరు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది. తీర్పు కాపీని అధ్యయనం చేసి హైకోర్టుకు వెళ్తాము'ని సంజయ్ తెలిపారు. ట్రిబ్యునల్ చైర్మన్ గా ఉన్న స్పీకర్ తీర్పును వ్యతిరేకిస్తున్నామని, స్పీకర్ రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉండాలని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. స్పీకర్ పూర్తిగా విఫలమయ్యారని, స్పీకర్ తీర్పుపై జనాలు నవ్వుకుంటున్నారని, వ్యవస్థలపై ఉన్న నమ్మకం పోయిందని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఉప ఎన్నికలు వస్తాయా అని సీఎం అన్నారని, తాజాగా స్పీకర్ జడ్జిమెంట్ కూడా సీఎం మాటలలాగానే ఉందని విమర్శించారు.

## రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవన నిర్మాణం

### పనుల పురోగతిని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ

హైదరాబాద్,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను రోడ్లు మరియు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్లు రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మరియు కన్‌స్టలెంట్లు పాల్గొన్నారు. పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంబంధిత అధికారులకు మరియు సంస్థలకు కీలక ఆదేశాలను జారీ చేశారు. సుమారు రూ. 2583.00 కోట్లు వ్యయంతో 36.52 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న హైకోర్టు భవనం రాష్ట్ర ఐకానిక్ బిల్డింగ్ లా ఉండాలని, అధికారులు అందుకు తగ్గట్టుగా మనసుపెట్టి పనిచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనుల్లో జాప్యం కలగకుండా ఉండటానికి, కన్‌స్టలెంట్లు డ్రాయింగ్ షెడ్యూల్‌ను ముందుగానే అందించాలి. దీనివల్ల కాంట్రాక్ట్ సంస్థ అవసరమైన సిబ్బందిని, యంత్రాలను మరియు సామగ్రిని సిద్ధం చేసుకోవడానికి వీలవుతుంది. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థను ఆదేశించారు.'నుల పురోగతిపై శాఖా పరమైన అధికారులు కన్‌స్టలెంట్ మరియు కాంట్రాక్టర్‌తో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జ్యుడీషియల్ అధికారుల సూచనల మేరకు సవరించిన ఎ÷-లాన్లను వెంటనే సిద్ధం చేసి అనుమతులు తీసుకోవాలని కన్‌స్టలెంట్లను ఆదేశించారు. అలాగే, జోన్ 2కి సంబంధించిన అటవీ శాఖ అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు.

తెలంగాణ ప్రభుత్వము
శంకర్‌పల్లి మునిసిపాలిటీ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఎల్ఆర్.నెం. ఇ1/ఎంసిఎస్/139/2025 తేది: 16.12.2025
1) జెసిబి మరియు ట్రాక్టర్ ఎంగేజ్ చేసుకొనుట 2) సిసి రోడ్లు వేయుట కొరకు రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి టెండర్లు ఆహ్వానించబడుచున్నవి మరియు 23-12-2025న ఉ.10.00 గం.ల వరకు కమిషనర్, శంకర్‌పల్లి మునిసిపాలిటీ వారిచే స్వీకరించబడతాయి మరియు అదేరోజు ఉ.గం.10.30 వద్ద హాజరైన టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో కమిషనర్, శంకర్‌పల్లి మునిసిపాలిటీ వారిచే తెరువబడతాయి. పిలువబడిన టెండర్ల షెడ్యూలు ఈ దిగువ విధంగా ఉన్నవి. టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేది: 16-12-2025న ఉ. 10.30 గం.లకు. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు సమర్పించు తేది: 23-12-2025న ఉ. 10.00 గం.లకు. టెండర్లు తెరుచుట: 23-12-2025న ఉ. 10.30 గం.లకు. తదుపరి వివరముల కొరకు ఇ ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్లాట్‌ఫారం అనగా https://tender.telangana.gov.in దర్శించండి లేదా శంకర్‌పల్లి మునిసిపాలిటీ కార్యాలయంలో సంప్రదించండి. సంప్రదించు నెం. 7337323577/ 7331127776.
సం/- కమిషనర్, శంకర్‌పల్లి మునిసిపాలిటీ
R.O.No.12094-PP/CL/ADVT/1/2025-26, Date:17.12.2025

### శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి

## దివ్య ఆశీస్సులతో మహా పాదయాత్ర



**మంచిర్యాల, 17,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రం ధనుర్మాసం సందరరేగా లోక కళ్యాణార్థం ఈ నెల 25న ఉదయం 8 గంటలకు హమాలీవాడ శ్రీ శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి బొక్కలగుట్ట ఎళీళీష్యముఖ పర్వతం వరకు హిందూ ఉత్సవ సమితి-మంచిర్యాల ఆధ్వర్యంలో 12కిలోమీటర్లు మహా పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని విశ్వ హిందూ పరిషత్ నిర్వాహకులు బుధవారం తెలిపారు. పర్వతం చుట్టూ గోమాత తో గిరిప్రదక్షిణ చేయబడునని, కావున హిందూ బాంధవులు పెద్ద ఎత్తున ఇందులో పాల్గొని విజయవంత చేయగలరని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఆ ఎస్ ఎస్ నగర కార్యవహా పర్వతాల నర్సయ్య ,అధ్యక్షులు చుంచు రాజకిరణ్, కార్యదర్శి కర కంటి రవీందర్, ఉపాధ్యక్షులు జూపక సుదీర్, రాజేష్ శర్మ, రామగిరి శ్రీనివాస్,సతీష్, ప్రతాప్,కండె బద్రి నారాయణ పాల్గొన్నారు.

### రామగుండం పోలీస్ కమిషనరేట్

## సందర్శించిన మల్టీజోన్ ఐజి

- పంచాయతీ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష
- పోలీస్ కమీషనర్ నూతన గృహ నిర్మాణ పనుల పరిశీలన






**మంచిర్యాల, 17,డిసెంబర్ (ప్రజాజ్యోతి):** మల్టీజోన్ 1 ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను బుధవారం సందర్శించారు. పోలీస్ కమిషనర్ రేట్ చేరుకున్న ఐజి ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆర్ముడ్ సాయిధ దళ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించి , సీపీ కార్యాలయం లో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, సున్నిత/సాధారణ పోలింగ్ ప్రక్రియ, ఫలితాల వివరాలు, కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణ, నేర నియంత్రణ కోసం చేపట్టుతున్న ముందస్తు చర్యలపై తదితర అంశాలపై సీపీ తో చర్చించారు. శాంతి భద్రత పరిరక్షణలో ఎటువంటి రాజీపడకూడదు. నేరాల నివారణకు ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, అదేవిధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో సమన్వయం, గ్రామలను సందర్శించి, ఇనార్మేషన్ వ్యవస్థ, నిఘా బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ఐజి సూచించారు. తర్వాత కమిషనరేట్ పరిధిలో నిర్మాణం దశ లో ఉన్న పోలీస్ కమీషనర్ నివాస గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై వివరాలను తెలుసుకొన్నారు. పనులు నాణ్యతతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు.

### ఓటు వేయడానికి వచ్చిన వృద్ధురాలి సమస్య చూసి

### వెంటనే స్పందించి మానవత్వంతో వృద్ధురాలికి సాయం చేసిన పోలీస్ కానిస్టేబుల్



**మంచిర్యాల, 17,డిసెంబర్ (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం సిర్సా గ్రామం పోలింగ్ నడవలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధురాలు బుధవారం తన ఓటు హక్కును వినియోగించు కోవడానికి కుటుంబ సభ్యుల సాయంతో పోలింగ్ కేంద్రానికి వచ్చారు. అక్కడే విధుల్లో ఉన్న కానిస్టేబుల్ మానవత్వం తో ఆ వృద్ధురాలిని తన చేతులతో ఎత్తుకొని లోపలికి తీసుకెళ్లారు. వృద్ధురాలికి ఓటు వేసేలా సహకారం అందించి తన సేవాభావాన్ని, మానవత్వం చాటుకున్నారు. వృద్ధురాలి కి సహాయం చేయడానికి పోలీసుల చొరవను గ్రామస్థులు అభినందించారు.

## ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంతకాలం విజయోత్సవ ర్యాలీలు నిషేధం

- మంచిర్యాల డీసీపీ భాస్కర్





**మంచిర్యాల, 17,డిసెంబర్ (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జిల్లా జైపూర్, భీమారం, చెన్నూర్, కోటపల్లి, మందమర్రి మండలాల లోని పలు పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను మంచిర్యాల జోన్ డీసీపీ ఏ. భాస్కర్ బుధవారం పరిశీలించారు.మూడవ విడత ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు జిల్లాలో భద్రతా చర్యలను క్షుణ ంగా పర్యవేక్షిస్తూ మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ బీమారం, ఇందారం, జైపూర్, చెన్నూర్, కోటపల్లి లలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి పై బందోబస్త్ పై అప్రమత్తంగా ఉండాలని ఏలాంటి ఎలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పోలీస్ అధికారులతో పర్యవేక్షి స్తున్నట్టు తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా శాంతిభద్రతలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమల్లోనే కొనసాగుతుందని, మూడు దశల పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఏ విధమైన విజయోత్సవాలు, ర్యాలీలు, బైక్ శోభాయాత్రలు, డీజే కార్యక్రమాలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ఉండడానికి ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ నాయకులు సహకారం అందించాలని డీసీపీ కోరారు.

## ఖానాపూర్‌లో పెన్షనర్ల దినోత్సవం



**ఖానాపూర్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)** జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందరరేగా ఖానాపూర్ పెన్షనర్ల సంఘ భవనంలో బుధవారం జరుపుకున్నారు పెన్షనర్ల ఆశాజ్యోతి అయిన ధరం స్వరూప్ నకార పెన్షనర్ల కోసం చేసిన కృషి నీ కొనియాడరు కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్లు వి లక్ష్మీకాంతం,కరిపేయమ్మాజీ రా పెల్లి బుచ్చన్న లను శాలువాలతో సత్కరించారు కార్యక్రమంలో సామ లక్ష్మీనారాయణ కోశాధికారి రా పెల్లి రమేష్ జిల్లా కౌన్సిలర్ పడాల రాజగోపాల్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ కిషన్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శి బి నరసింగరావు జిల్లా కౌన్సిలర్ డి రాజమౌళి ఆర్గనైజింగ్ కార్యదర్శి పెన్షనర్ సభ్యులు పాల్గొన్నారు

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్స్ డే

- కరువు బత్యంతో కూడిన 50 శాతం పెన్షన్ పెంపుదల కొరకు కృషి చేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి విజ్ఞప్తి

**మంచిర్యాల, 17,డిసెంబర్ (ప్రజా జ్యోతి ):** సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల లో ఘనంగా పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈరోజు సందర్భంగా కరువు బత్యంతో కూడిన 50 శాతం పెన్షన్ పెంపుదల కొరకు కృషి చేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి మనవి చేశారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నేషనల్ పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమాని కన్నా ముందు పెన్షనర్స్ డే సందరరేగా కేక్ కట్ చేసి బొగ్గు పెన్షన్ దారులు ఒకరికొకరు కేక్ ని తినిపించు కొని పెన్షన్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందరరేగా పలువురు సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులు మాట్లాడుతూ 1998 నుంచి అమలులోకి వచ్చిన మూడవ బెనిఫిట్ గా కంట్రిబ్యూటరీ కోల్ మైండ్స్ పెన్షన్ గత మూడు దశాబ్దాలుగా పెన్షన్ పెంపుదలకు నోచుకోక చాలీచాలని అతి తక్కువ పెన్షన్తో ఆర్థిక ఇబ్బందుల్లో దాదాపు సింగరేణి కోల్ ఇండియా లోని ఆరు లక్షల మంది బొగ్గు పెన్షన్ దారులు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని, వారి కుటుంబాలను పోషించలేక రోగాలు నొప్పులు వస్తే సరి అయిన వైద్యానికి డబ్బులు లేక అసువులు భాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1998 లో చేసుకున్న ఒప్పందం మేరకు మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి కోల్ మైన్స్ పెన్షన్ పెంచాలని ఒప్పందంలో ఉన్న కూడా ఒక్క పైసా కూడా పెంచకపోవడం చానా శోచనీయమని అన్నారు. కోల్ మైన్స్ పెన్షన్ ను పెంచాలని గత 28 సంవత్సరాలుగా పెన్షన్ పెంచాలని 60,70,80 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులైన విశ్రాంత బొగ్గు పెన్షన్దారులు న్యూఢిల్లీలోని జంతర్ మందార వద్ద, కలకత్తాలోని కోల్ ఇండియా కార్యాలయం ముందుఅలాగే నాగపూర్, కొత్తగూడెం లలో హైదరాబాద్ సింగరేణి ప్రధానం కార్యాలయం ముందు ఎన్నోసార్లు ధర్నాలు నిరసన ఆందోళన కార్యక్రమాలు చేసిన చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా కోల్ ఇండియా కేంద్ర ప్రభుత్వం, జాతీయ కార్మిక సంఘాలు పట్టించుకున్న పాపాన పోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా తెలంగాణ ముద్దుబిడ్డ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, సింగరేణి కోల్ ఇండియా విశాంత బొగ్గు పెన్షన్ దారుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కరువు బత్యంతో కూడిన 50 శాతం కోల్ మైన్స్ పెన్షన్ పెంచే విధంగా కృషి చేయాలని పెన్షనర్స్ డే సందరరేగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ని మరో సారి కోరా రు. అదే విధంగా సింగరేణి కోల్ ఇండియాలోని విశ్రాంత బొగ్గు కార్మికులకు పెన్షన్ పెంచాలని పార్లమెంటు సాక్షిగా గలమెత్తిన పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష కు ఈ సందరరేగా విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులు తమ కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. చివరగా సింగరేణి కోల్ ఇండియాలోని విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులు తమ పెన్షన్ పెంపుదల కోసం అధికారులకు మాదిరిగానే సిపిఎంఆర్ఎస్ 25 లక్షల వరకు పెంచాలని, గ సీలింగ్ కూడా 2016 నుండి అమలు చేయాలని ఈ సందరరేగా కోల్ ఇండియా మర సింగరేణి యాజమాన్యాలను డిమాండ్ చేస్తూ తమ హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని బొగ్గు పెన్షన్ దారులకు పెన్షనర్స్ డే సందరరేగా పిలుపునిచ్చారు. ఈ సందరరేగా సింగరేణి విశ్రాంత పెన్షన్ దారుల ఐక్యత వర్ధిల్లాలి, కరువు పత్యంతో కూడిన 50 శాతం పెన్షన్ పెంపుదాల కోసం పోరాడుదామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజేల్లి వెంకటయ్య, గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, ముఖ్య సలహాదారుడు బోడ రాజమౌళి, ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని, లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు జి రాజిరెడ్డి, గోపతి లక్ష్మణ్, అడిచర్ల రాజేశం, చిప్ప రామస్వామి, పర్వతాలు యాదవ్, రామ్ రెడ్డి, ఏ గంగయ్య, పరిషే శ్రీనివాస్, చారి, బాపు, ఒద్దె పోషం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పెన్షనర్స్ డే జరుపుకున్న చౌదరి గూడ వాసులు



**మంచిర్యాల, 17,డిసెంబర్ (ప్రజాజ్యోతి):** జాతీయ పెన్షనర్ డే ను బుధవారం పోచారం సర్కిల్ చౌదరి గూడ వెంకటాద్రి టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్ లో ఘనంగా సింగరేణి విశ్రాంత కార్మికులు జరుపుకున్నారు. జాతీయ పెన్షనర్స్ డే పురస్కరించుకొని పెన్షనర్ల కొరకు కృషి చేసిన ధరమ్ స్వరూప్ నకారా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెలేరే అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, 1977 కు ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ పొందిన తరువాత అతి దురరే జీవితం గడపడం చూసి పెన్షన్ క్షమ భిక్ష కాదని, అది ఒక హక్కు అని భావించి సుప్రీం కోర్ట్ లో పెన్షనర్లకు కరువు భత్యంతో పాటు ప్రజా వ్యాజ్యం పిటిషన్ వేసి 1982 డిసెంబర్ 17 న కేస్ గెలవడం జరిగిందన్నారు. దేశం లో రకరకాల పెన్షన్ ఫండ్లు ఉండటం మూలాన ఒకరికి ఎక్కువ తక్కువ పెన్షన్ లభిస్తుంది.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక రకం ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు ఇ పిఎస్(ఎంప్లాయిస్ పెన్షన్ స్కీం)-95, సింగరేణి కార్మికులు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం(సిఎంపిఎస్)-98 ప్రకారం కనీస పెన్షన్ నెలకు రూ.1,000 మాత్రమే పొందుతున్నారని, 2004 తరువాత వచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని ఆందోళనలు, నిరసనలు తెలుపుతున్నారన్నారు. ప్రతి పెన్షనరకు గౌరవప్రద, సుఖవంత జీవితం గడిపేందుకు, అన్ని రకాల వైద్య సదుపాయాలను ఉచితంగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెలేరే అసోసియేషన్ ఉప ప్రధానకార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, వెంకటాద్రి టౌన్ షిప్ కాలనీ వెలేరే అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వినోద్,ఎం.శాంభయ్య, కె.రాములు, ఏ.మల్లయ్య, వి.సుధీర్, కొమురయ్య, జగదీశ్వర్ రెడ్డి, ఎం.రాజా నర్సు, ¬ s.నారాయణ తదితర పెన్షనర్లు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం

- ఈనెల 18వ తేదీ నుంచి 31వ వరకు - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత



**మంచిర్యాల, 17,డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమాన్ని ఈనెల 18వ తేదీ నుంచి 31వ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత బుధవారం తెలిపారు. ఈ సందరరేగా మాట్లాడుతూ, జిల్లాలో ఇంటింటి సర్వే కార్యక్రమంలో 650 టీముల ద్వారా సుమారు రెండు లక్షల 12,500 ఇళ్లను సర్వే కార్యక్రమంలో చేపట్టినట్లు ఎనిమిది లక్షల జనాభాను ఈ సర్వే కార్యక్రమంలో అడుగుతున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి టీం లో ఆశా కార్యకర్త ఆయా కేటాయించిన ఇళ్లలో తిరుగుతూ కుష్టి వ్యాధి గురించి తెలియజేసి వాటి వివరాలను తెలుసు కుంటున్నట్టు తెలిపారు. ముఖ్యంగా కుష్టు వ్యాధి మైకో బాక్టీరియం అని, బ్యాక్టీరియా వల్ల వచ్చే అతి సామాన్యమైన వ్యాధి కుష్టు వ్యాధి ముఖ్యంగా చర్మానికి నరాలకు సోకుతుంది కుష్టు వ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి వ్యాధి లక్షణాలను బహిర్గతం కావడానికి సుమారు మూడు సంవత్సరముల నుంచి ఐదు సంవత్సరముల వరకు పడుతుంది కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చన్నారు. దీనికి వయసు లింగ బేధం లేదని, కుష్టు వ్యాధి వంశపార్యపర్యం కాదని, శాపము పాపము అంతకన్నా కాదన్నారు. కుష్టు వ్యాధి ఆరు నెలల నుంచి 12 నెలల్లో బౌల్ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం అవుతుందని, కుష్టు వ్యాధి రోగులు పూర్తిగా సామాజిక జీవితం గడపవచ్చని, ప్రారంభ దశలోని గుర్తించడం ద్వారా కుష్టు వ్యాధి అంగవైకల్యానికి దారి ఇయ్యదన్నారు. చికిత్స పూర్తయిన తర్వాత చికిత్స తీసుకుంటున్న రోగులలో అంగవైకల్యం ఉంటే శస్త్ర చికిత్స ద్వారా సరి చేయవచ్చని, కావున ఆశ ఆరోగ్య కార్యకర్తలు ఈ క్రింది లక్షణాలు ఉన్నవారికి కుష్టు వ్యాధి మచ్చలు సహజ చర్మపురంగు కంటే తక్కువ లేదా ఏర్పూరు లేదా రాగి రంగు కలిగి ఉంటాయి మచ్చలపై స్పర్శ ఉండదన్నారు. నొప్పి ఉండదని, ఈ ప్రదేశములైన రావచ్చును కావున చర్మంపై ఏ రకమైన మచ్చ ఉండదని, మీ ఇంటికి వచ్చే ఆరోగ్య ఆశా కార్యకర్తలను సంప్రదించండని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని కోరారు. మంచిర్యాల జిల్లాలో ఇప్పటివరకు 70 లెప్రసీ కేసులను గుర్తించి చికిత్సలు అందించడం జరుగుతున్నదని, కావున జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆశ ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో సందర్శించినప్పుడు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి అవగాహనా చికిత్సలు అందజేయాలని, కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించిన తర్వాత వైద్యాధికారుల దగ్గరికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల దగ్గరికి పంపించాలని ఆదేశించారు. ఈ సందరరేగా అవగాహన కార్యక్రమాల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పోస్టర్లను ఫ్లెక్సీలు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అప్పల ప్రసాద్ డి పి ఎం ఓ రాఘవయ్య డిపిఓ ప్రశాంతి సుమన్ మార్త సిహెచ్ లింగారెడ్డి వెంకటేశ్వర్లు సంతోష్ బుక్ వెంకటేశ్వర జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టుతున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ పై కేటీఆర్ అసత్యపు ఆరోపణలు

- ఖండించిన ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖానాపూర్ డిసెంబర్ 17( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ అభివృద్ధి కోసం శ్రమిస్తూ ప్రజల్లో మెలుగుతున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పై టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అవాస్తవు ఆరోపణలను బుధవారం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఖండించారు హైదరాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ కంటే జాన్సన్ నాయక్ నియోజకవర్గంలో ఎక్కువగా అందుబాటులో ఉంటారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఎలాంటి వాస్తవాధారం లేదని తెలిపారు. ఎమ్మెల్యే ప్రతిరోజూ 'మార్నింగ్ వాక్' కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో తిరుగుతూ ప్రజలతో మమేకమై ప్రత్యక్షంగా సమస్యలు తెలుసుకుని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజలు ఆకర్షితులై గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆశీర్వదించి పట్టం కట్టారని నియోజకవర్గము లో అత్యధికంగా సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ గెలిచిందని అన్నారు దీనితో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ఈ ఎన్నికల్లో ప్రజాబలం స్పష్టంగా నిరూపితమైందని తెలిపారు.దొరల పాలనకు ముగింపు పలికి ప్రజా పాలన ప్రారంభమైందని, ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. మరోసారి ఎమ్మెల్యే అసత్యపు ఆరోపణలు చేస్తే టిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలని గ్రామాల్లో టిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలనితిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఆదివాసీ ముద్దుబిడ్డగా ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక చేస్తున్న కేటీఆర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ తో పాటు పట్టణ పార్టీ అధ్యక్షులు నిమ్మల రమేష్ సర్పంచ్ సచిన్ షబ్బీర్ భాష జంగిలి శంకర్ శేషాద్రి గుడాల రాజన్న తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఇళ్లు కాలిపోయిన కుటుంబానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

- తక్షణ సాయం క్రింద 10వేల ఆర్థికసహాయం

**ఖానాపూర్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఇంద్రవెల్లి మండలం ధ్రువగూడ గ్రామానికి చెందిన మడావి శ్రీకాంత్ ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయింది. విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి, అధికారులతో మాట్లాడి బాదితులకు నష్ట పరిహారం అందజేయాలని సూచించారు. తక్షణ సాయం క్రింద ఎమ్మెల్యే స్వయంగా రూ. 10వేల ఆర్థిక సహాయం చేశారు. ఇందిరమ్మ ఇళు ఇచ్చే బాధ్యత తమదేనని బాధితులకు భరోసా కల్పించారు





## వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి

గద్వాల డిసెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ నిర్వహణను జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు.బుధవారం ఉదయం ఐడిఓసి సమావేశపు మందిరంలో వెబ్ కాస్టింగ్ తో పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తూ అలంపూర్,ఇటిక్యాల,మానవపాడు,ఉండవల్లి,ఎర్రవల్లి మండలాల్లో





పోలింగ్ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు,ఇతర సిబ్బంది విధులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా ఎన్నికల యంత్రాంగం పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.మూడో విడత ఎన్నికలు జరిగే ఐదు మండలాల్లో మొత్తం 75 గ్రామ పంచాయతీలలో ఏడు జీపీలు ఏకగ్రీవం కాగా మిగిలిన గ్రామ పంచాయతీలలో సర్పంచ్ తో పాటు 638 వార్డు సభ్యుల ఎన్నికకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆయా పోలింగ్ స్టేషన్లలో మొత్తం 638 మంది ప్రిసైడింగ్ అధికారులు,792 మంది ఓపిఓ లు విధులు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు.ఆయా గ్రామ పంచాయతీలలో మొత్తం 1,00,372 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు.ఇందులో 50,976 మంది మహిళలు,49,393 మంది పురుషులు,ఇతరులు ముగ్గురు ఉన్నట్లు పేర్కొన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో ఒక స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారి పోలింగ్ సజావుగా జరిగేందుకు పర్యవేక్షణ చేస్తారన్నారు. జోనల్,స్థానిక మండల స్థాయి అధికారులు,పోలీస్ యంత్రాంగం,ఇతర సిబ్బంది పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు విధులు నిర్వర్తిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జడ్పీ డిప్యూటీ సీఈవో నాగేంద్రం,డిపిఓ శ్రీకాంత్,ఇతర అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు – పోలింగ్ కేంద్రాలపై జిల్లా ఎస్పీ జానకి విస్తృత పర్యటన

మహబూబ్‌నగర్ డిసెంబర్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి విస్తృతంగా పర్యటిస్తూ అడ్డాకుల మండలంలోని ఆడాకుల గ్రామం,



కందూరు గ్రామం మరియు మూసాపేట మండలంలోని జానంపేట గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా సంబంధిత అధికారులు, సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా అన్ని భద్రతా మరియు మౌలిక సదుపాయాల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తు, నిరంతర నిఘా, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఎస్పీ జానకి ఆకస్మిక పర్యటన

- మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ భద్రత
- శాంతియుత, పారదర్శక ఓటింగ్‌పై ప్రత్యేక దృష్టి

మహబూబ్‌నగర్ డిసెంబర్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా అంతటా శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ దరావత్ జానకి విస్తృతంగా పర్యటించారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఎన్నికలు జరుగుతున్న వివిధ మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను



సందర్శించి భద్రతా ఏర్పాట్లను స్వయంగా సమీక్షించారు. అడ్డకల్ మండలం అడ్డకల్, కందూరు, మూసాపేట మండలం జానంపేట, భూత్పూర్ మండలం అన్నాసాగర్, బాలానగర్ మండలం ఉడిత్యాల, గంగాధర్పల్లి, మోతీఘన్‌పూర్, జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. అక్కడ అమలు చేస్తున్న బందోబస్తు, నిఘా వ్యవస్థలను పరిశీలించి, పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి స్థాయి భద్రతా ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పోలింగ్ అనంతరం జరిగే కౌంటింగ్ ప్రక్రియను కూడా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, ఇందుకోసం పూర్తి స్థాయి సిబ్బంది, భద్రతా బలగాలతో ముందస్తు సన్నద్ధత అవసరమని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి సిబ్బంది అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ జానకి తెలిపారు.

# జిల్లా పంచాయతీ పోలింగ్ పై కలెక్టర్ ఆరా

- జినుకుంట గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్
- మధ్యాహ్నం ఒంటి గంట లోపు క్యూలో ఉన్నవారికి ఓటు అవకాశం
- నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) నాగర్‌కర్నూల్ జిల్లాలో మూడవ దఫా పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, క్రమబద్ధంగా జరుగుతున్నదీ లేదీ తెలుసుకునేందుకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్ మండల పరిధిలో ఉన్న జినుకుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా పోలింగ్ సరళి, ఓటర్ల హాజరు, అధికారులు నిర్వహిస్తున్న విధులు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు



గురికాకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును. వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ మొత్తం ఎన్నికల నిబంధనల ప్రకారం క్రమపద్ధతిలో సాగాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో ఉన్న క్రమాన్ని అనుసరించి ఓటర్లను గుర్తించి పోలింగ్ నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గంటకు సంబంధించిన పోలింగ్ శాతాన్ని పీఓ డైరీలో తప్పనిసరిగా నమోదు చేయాలని స్టేజ్–2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.
మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని,
కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపు ప్రక్రియను కూడా పూర్తిగా పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికైన వార్డు సభ్యులతో సజావుగా ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించాలని ఎన్నికల అధికారికి కలెక్టర్ సూచించారు.
పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ మొత్తం ఎలాంటి అంతరాయాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు.

# ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ను జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు.బుధవారం మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మానవపాడు మండల కేంద్రంతోపాటు జల్లాపురం,బోరవెల్లి ప్రభుత్వ పాఠశాలలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.పోలింగ్ సరళిని పరిశీలించి,సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఓటు వేయడానికి వచ్చేవారిని తప్పించి మిగతా వారిని పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో ఉండేలా చూడాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు.ఆయా పోలింగ్ స్టేషన్ల వారీగా ఉన్న ఓట్ల వివరాలను అడిగి,ఓటర్ల జాబితాను పరిశీలించారు.ఓటు





వేసేందుకు వచ్చిన వారి వివరాలను ఓటరు జాబితాలో చూసి ఎన్నికల సంఘం నిర్దేశించిన ఏదైనా గుర్తింపు కార్డు పరిశీలించి ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలన్నారు.బ్యాలెట్ పేపర్లపై పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను పరిశీలించారు.ఓటర్లకు బ్యాలెట్ పేపర్లు ఇచ్చాక బ్యాలెట్ బాక్స్ లో వేసేంత వరకు పోలింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియను గమనించాలన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం గేటు లోపల క్యూలో వేచి ఉన్న వారందరికీ ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలన్నారు.ఓటు వేసేందుకు వచ్చే వికలాంగులు, నడవలేని వృద్ధులకు వీల్ చైర్ ఏర్పాటు చేయడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.
పలువురు ఓటర్లతో మాట్లాడి వారికి కల్పించిన సౌకర్యాలపై మాట్లాడారు.అనంతరం కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన గదులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఎన్నికల అధికారులు రామలింగేశ్వర్,రాఘవ,శ్రీనివాస్ జోషి,శివప్రసాద్,అగస్టీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో చివరి దశ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి

- ప్రశాంతంగా ముగిసిన 3వ విడత ఎన్నికలు పోలింగ్
- జిల్లాలో చివరి విడత పోలింగ్ శాతం 83.01 శాతం నమోదు

నాగర్ కర్నూల్ డిసెంబర్ 17 (ప్రజాప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లాలో 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రశాంతంగా కొనసాగిందన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ సజావుగా సాగినట్లు ఆయన స్పష్టం చేశారు.జిల్లాలోని అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్, లింగాల, పదరా, ఉప్పునుంతల, చారకొండ మండలాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో చివరి విడత పోలింగ్ శాతం 83.01, శాతం నమోదు.
అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్, లింగాల, పదరా, ఉప్పునుంతల, చారకొండ మండలాల్లోని మొత్తం 1,79,464, ఓట్లలో పోలైన ఓట్లు 1,49,222, మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం.. అచ్చంపేట, మండలంలో మొత్తం ఓటర్లు 30,675, మంది ఉండగా, 26,652, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.09 శాతం నమోదు అయింది.
అమ్రాబాద్, మండలంలో మొత్తం ఓటర్లు 17,004, మంది ఉండగా, 12,852, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 75.06, శాతం నమోదు అయింది. బల్మూరు, మండలంలో మొత్తం ఓటర్లు 34,802, మంది ఉండగా, 28,037, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.06, శాతం నమోదు అయింది.
లింగాల, మండలంలో మొత్తం ఓటర్లు 31,190 ,మంది ఉండగా, 25,317,మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 81.02, శాతం నమోదు అయింది. పదరా, మండలంలో మొత్తం ఓటర్లు 15,838, మంది ఉండగా,12,909 , మంది ఓటు



హక్కు వినియోగించుకున్నారు. 81.05, శాతం నమోదు అయింది. ఉప్పునుంతల, మండలంలో మొత్తం ఓటర్లు 30,453, మంది ఉండగా, 26,576, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.03, శాతం నమోదు అయింది. చారగొండ, మండలంలో మొత్తం ఓటర్లు 19,502, మంది ఉండగా, 16,879, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.06, శాతం నమోదు అయింది నాగర్ కర్నూలు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు .
కొన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్ణీత సమయం అయిన మధ్యాహ్నం ఒంటి గంటకు పోలింగ్ ముగిసినప్పటికీ, అప్పటికే లైన్లో ఉన్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఇందుకోసం గేట్లు మూసి, క్యూలైన్‌లో ఉన్న ప్రతి ఓటరు ఓటు వేసే వరకు పోలింగ్ కొనసాగించామని వివరించారు.
పోలింగ్ ప్రక్రియ మొత్తం శాంతియుతంగా ముగిసేలా జిల్లా యంత్రాంగం ముందస్తుగా సమన్వయంతో చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. అలాగే ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి గొడవలు, అపోహలు తలెత్తకుండా పోలీసు, రెవెన్యూ అధికారులతో కలిసి తగిన భద్రతా చర్యలుతీసుకున్నామని పేర్కొన్నారు.
ప్రజాస్వామ్య పండుగలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.

# ప్రజాస్వామ్యానికి పండుగలా మారిన మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు

- మహబూబ్‌నగర్ జిల్లాలో 88.36 శాతం పోలింగ్‌తో ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్ – కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

మహబూబ్‌నగర్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాట్ల





మధ్య ప్రశాంతంగా ముగిసింది. మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లావ్యాప్తంగా సజావుగా సాగాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్‌కు ఓటర్లు భారీగా తరలివచ్చారు. చలిని కూడా లెక్కచేయకుండా ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 9 గంటల వరకు 25.38 శాతం, 11 గంటల వరకు 60.63 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 81.44 శాతం పోలింగ్ నమోదు కాగా, తుది పోలింగ్ శాతం 88.36గా నమోదైంది. పోలింగ్ ప్రారంభం నుంచే కలెక్టర్ విజయేందిర బోయి వివిధ మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును పరిశీలించారు. మూసాపేట మండలం జానంపేట, అడ్డాకల్ మండలం గుడిబండ, కొమిరెడ్డిపల్లి, బాలానగర్ మండలం మోతీఘనపూర్, బాలానగర్ మండల కేంద్రం, కేతిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లోని మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు, హెల్ప్ డెస్కులు, ఓటర్లకు అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని తనిఖీ చేశారు.
మూడో విడతలో మొత్తం 133 సర్పంచ్ స్థానాలకు గాను నామినేషన్ల ఉపసంహరణ నాటికే 10 స్థానాలు ఏకగ్రీవం కాగా, జడ్చర్ల మండలంలో ఒక సర్పంచ్ స్థానానికి నామినేషన్లు దాఖలు కాకపోవడంతో మిగిలిన 122 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అలాగే 1152 వార్డు స్థానాలకు గాను 231 వార్డులు ఏకగ్రీవం కాగా, 7 వార్డుల్లో జీరో నామినేషన్లు నమోదయ్యాయి. వీటిని మినహాయించి 914 వార్డు స్థానాలకు పోలింగ్ జరిగింది. జిల్లావ్యాప్తంగా 1152 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీస్ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు వెబ్‌కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణ కొనసాగింది. కలెక్టరేట్ నుంచే వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కూడా క్యూలైన్లలో ఉన్న ప్రతి ఓటరికి ఓటు వేసే అవకాశం కల్పించారు. కౌంటింగ్ ప్రారంభం
పోలింగ్ ముగిసిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. పారదర్శకత కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వీడియోగ్రఫీ ద్వారా కౌంటింగ్ ప్రక్రియను రికార్డు చేశారు. జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి సమన్వయంతో చేపట్టిన పటిష్ఠ చర్యల ఫలితంగా మూడో విడతతో పాటు మొత్తం గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా, విజయవంతంగా ముగిశాయని అధికారులు తెలిపారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధుల సమన్వయం అవసరం

- ఎల్లంబాయి తాండా నూతన సర్పంచ్‌కు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అభినందనలు

మహబూబ్‌నగర్ డిసెంబర్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఎల్లంబాయి తాండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన సభావత్ సత్య బుధవారం మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల మద్దతుతో లభించిన ఈ విజయం కేవలం పదవి మాత్రమే కాదని, ప్రజలు అప్పగించిన గొప్ప బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ప్రతి గడపకు అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా తాండా గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్య సేవల వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శక పాలన కొనసాగించాలని, ప్రజాప్రతినిధులు ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను



ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఎల్లంబాయి తాండా గ్రామ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సహకారం అన్నివిధాలా అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లంబాయి తాండా సర్పంచ్ సభావత్ సత్య, ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు హన్మంతు, రాజు, నాయకులు చంద్రనాయక్, నరేష్, గణేష్, యాదయ్య, జములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామికి వెండి వితరణ

మల్దకల్ డిసెంబర్ 17(ప్రజా జ్యోతి డివిజన్): ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహాలకు 108 కేజీల వెండితో వెండి కవచాలు తయారు చేయడానికి గాను వెండిని సేకరిస్తున్నారు.ఇందులో భాగంగా కర్నూలు జిల్లా కోడుమూరు



గ్రామానికి చెందిన మాచర్ల చంద్రిక కుటుంబ సభ్యులు 211 గ్రాముల వెండిని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావుకు అందజేశారు. దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం దాతలకు స్వామివారి శేష వస్త్రం స్వామి వారి చిత్రపటం ప్రసాదం బహూకరించారు.

## నూతన సర్పంచ్‌ను సన్మానించిన గోనె రాంప్రసాద్



**వరంగల్ సిటీ, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఒంటిమామిడి పల్లి గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో ఆడేపు స్రవంతి దయాకర్ బిఆర్ఎస్ మద్దతుతో అధిక మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా వరంగల్ కరీమాబాద్ కు చెందిన దస్తావేజు లేఖరుల సంఘం నేత గోనె రాంప్రసాద్ బుధవారం ఆడెపు దయాకర్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఒంటిమామిడి పల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## కోట్ల రూపాయలతో టెండర్ అయిన పనులను కొనసాగించాలంటూ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం






### బిఆర్ఎస్ పట్టణ కమిటీ

**నర్సంపేట నెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి టీయుఎఫ్ ఐడీసీ నీధుల నుండి తెచ్చిన 42 కోట్ల రూపాయలతో టెండర్ అయినా పనులను కొనసాగించాలంటూ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన నర్సంపేట బిఆర్ఎస్ పట్టణ కమిటీ.నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగిల్లి వెంకటనారాయణ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి. గత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట పట్టణ అభివృద్ధికై టీయుఎఫ్ ఐడీసీ నుండి జీవో ఈ 1/04/టీ యు ఎఫ్ డీఐసీ/సి ఎన్/2018-19..తేదీ 02-08-2019 న 42 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని ఆనాడే నర్సంపేట పట్టణ అభివృద్ధికి 40 రకాల పనులను గుర్తించి కౌన్సిల్ ఆమోదం తెలిపి.. టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయి.. గుర్తించిన పనులు ప్రారంభమై. పనులు పురోగతిలో ఉన్నాయని తెలియజేశారు. కానీ గత 2 సంవత్సరాల నుండి పనులు నిలుపుదల చేశారని.. కావున ఆగిపోయిన పనులను పునరుద్ధరించి నర్సంపేట పట్టణ అభివృద్ధి కొనసాగించాలని బిఆర్ఎస్ పట్టణ కమిటీ మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు మండల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ దేవోజు సదానందం, ఎండి పాషా, శివరాత్రి స్వామి,గద్దె చంద్రమౌళి,పెండం వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు పైసా ప్రవీణ్, సంపంగి సాలయ్య, సంకినేని హనుమంతరావు,బైరి నాగరాజు, అలకుంట మురళి, సారంగం, పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ అధ్యాపకురాలు కొట్టే శైలజకు డాక్టరేట్



**హసన్‌పర్తి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** కిట్స్ వరంగల్‌లోని ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న కొట్టే శైలజకు డాక్టరేట్ లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులోని కోనేరు లక్ష్మయ్య విద్యా ప్రతిష్ఠానం ద్వారా ఆమెకు పీహెచ్‌డీ డిగ్రీ ప్రదానం చేసినట్లు కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.బుద్ధిమంతమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల అభివృద్ధి, యంత్రాభ్యాసం, లోతైన అభ్యాస పద్ధతుల ఆధారంగా ఈఈజీ సంకేతాల ద్వారా భావోద్వేగాల గుర్తింపు అంశంపై శైలజ పరిశోధన సాగించారు. ఈ పరిశోధన గుంటూరులోని కోనేరు లక్ష్మయ్య విద్యా ప్రతిష్ఠానానికి సమర్పించగా, అక్కడి ఈసీఎం విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.ఆర్.కె. కుమార్ దబ్బకుటి పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తయింది. ఈఈజీ ఆధారిత భావోద్వేగ గుర్తింపు విధానం ద్వారా భావోద్వేగ, మానసిక ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని, సకాలంలో వైద్య సహాయం అందించి జీవన నాణ్యతను మెరుగుపరచవచ్చని ప్రొఫెసర్ అశోకరెడ్డి వివరించారు. నాడీ సంబంధిత వ్యాధులు, మానసిక ఆరోగ్య పర్యవేక్షణలో ఈ పరిశోధన ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. శైలజ పరిశోధనకు సంబంధించిన సాంకేతిక పత్రాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరిశోధనా పత్రికల్లో ప్రచురితమయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, సంస్థ చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్, ఏకశిల విద్యా సమితి సభ్యుడు అల్లూరి సత్యనారాయణ రాజు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి కొట్టే శైలజను శుభాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్‌రెడ్డి, అకడమిక్ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, ఈసీఐఈ విభాగాధిపతి ప్రొఫెసర్ కె.శివాణి, ఇతర డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని శైలజకు శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఐదుగురు దేవతామూర్తులకు కళ్యాణ మహోత్సవం



### సిల్వర్ జూబ్లీ వేడుకలు



**నర్సంపేట డిసెంబర్ 17( ప్రజా జ్యోతి) :** నర్సంపేట 17 డిసెంబర్ 2025 బుధవారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో ఆలయం లో ప్రతిష్టాపించిన దేవతామూర్తులకు కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ 25వ మండల పూజ మహోత్సవ భాగంలో రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం అర్చకులు అప్పల మురళీకృష్ణ శర్మ, శ్రీ వర్ఝుల ఆదిత్య శర్మ, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం అర్చకులు కూడా రామకృష్ణ శర్మ, పవన్ శర్మ,హరీష్ శర్మ, శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణము అర్చకులు ఆరుట్ల రామాచార్యులు శ్రీధరాచార్యులు శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణము అర్చకులు శ్రీ సముద్రాల సుదర్శన చార్యులు హర్షాచార్యులు నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం ఊకల్, శ్రీ సువర్చలాదేవి సహిత ఆంజనేయస్వామి కళ్యాణము అర్చకులు శ్రీ వెన్నంపల్లి నిశాంత్ శర్మ అవధానిలచే కళ్యాణ మహోత్సవాలు భక్తులు పల్లకీలలో దేవత మూర్తులను సేవ చేయడం జరిగింది. ఇంతవరకు ఒక్క వేదికపై ఐదుగురు దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవం చేయడం మొట్టమొదటిసారిగా భావిస్తూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందం వెల్లిబుచ్చారు. వేద బ్రాహ్మణులు ఆశీర్వచనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శింగిరకొండ మాధవ శంకర్ గుప్త, దేవాలయ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారం చంద్రశేఖర్ శ్రీరాం ఈశ్వరయ్య, ఇరుకుల వీరలింగం, వంగేటి గోవర్ధన్, దోమ కుంట్ల సదానందం, మాలే రాజేష్ చింతల నిరంజన్ దుబ్బ రమేష్ చిలువేరు వెంకటరాజ్యం బండారుపల్లి చెంచారావు మిడిదొడ్డి బాబురావు పెన్నా రామనందం అనంతుల రామనారాయణ పబ్బా రమేష్ వదిన పెల్లి శ్రీనివాస్ తక్కలపల్లి యుగంధర్ రావు భూపతి లక్ష్మీనారాయణ మాదాపూర్ రవీందర్ ఇరుకు కోటేశ్వరరావు, అనంతుల రామనారాయణ పబ్బా రమేష్ వదిన పెల్లి శ్రీనివాస్ తక్కలపల్లి యుగంధర్ రావు భూపతి లక్ష్మీనారాయణ మాదాపూర్ రవీందర్ మల్యాల రాజు కోమండ్ల భూపాల్ రావు ప్రతాప్ శ్రీకాంత్ సింగర్ కొండ వేణుగోపాల్ ఇరుకుల్ల శ్రీనివాస్ బాదం అనిల్ కుమార్ చింతల క్రాంతి శ్రీరామ్ కిరణ్ పాలకుర్తి శ్రీనివాస్ శంకరయ్య సింగరకొండ రామ్ రాజ్ గురుస్వాములు అర్చకులు మాలధర స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కూలీల హక్కులపై దాడి చేసే బిల్లును రద్దు చేయాలి

**- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**



**హనుమకొండ, డిసెంబర్-17 (ప్రజా జ్యోతి):** దశాబ్దాల పోరాటాల ఫలితంగా గ్రామీణ కూలీలు సాధించుకున్న ఉపాధి హక్కులను కాలరాసే కొత్త బిల్లును తక్షణమే రద్దు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి, కూలీల పని హక్కును తొలగించే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఇది భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావించాలన్నారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహ సెంటర్‌లో డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండా బిల్లును ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. డిమాండ్ ఆధారిత ఉపాధి వ్యవస్థను కేంద్రం ఇష్టానుసారంగా నిధులు కేటాయించే సాధారణ పథకంగా మార్చే ప్రయత్నమని విమర్శించారు. కొత్త బిల్లు ద్వారా రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపడం, గ్రామ సభల అధికారాలను తగ్గించడం, కూలీలపై నిఘా పెంచడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా మహిళా కూలీలు, వలస కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. కూలీల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని కాపాడేందుకు ఈ బిల్లును ఏకగ్రీవంగా తిరస్కరించి వెంటనే వెనక్కి తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ట్యాంకర్లతో త్రాగునీటి సరఫరా



### మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం..

**నర్సంపేట డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట ఒకటో వార్డు ప్రజలు గత వారం రోజుల నుండి నల్ల రాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని. మిషన్ భగీరథ నల్ల నీళ్లు రెండు రోజుల నుంచి పలుచోట్ల లీకేజీలు ఉండడంతో కొన్ని ఇళ్లల్లోకి నీళు రాకపోవడంతో మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఎలాగైనా ట్యాంకర్లు పంపించి ఇళ్లల్లోకి నీళ్లు రాని వారికి నీళ్ళు అందించే విధంగా చేయాలని కోరినారు.ఈ సందర్భంగా ఉదయం మున్సిపల్ నుండి ట్యాంకర్లు పంపించగా దగ్గరుండి ప్రతి ఇంటికి ట్యాంక్ తీసుకెళ్లి నీళ్లు అందించిన మాజీ కౌన్సిలర్.. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ ఎక్కడైతే లీకేజీలు ఉన్నాయో అతి త్వరలోనే మరమతులు చేయాలని 1వ వార్డు ప్రజలందరికీ నీళ్ల అందించాలని అన్నారు.1వ వార్డులోని పలు గల్లీలో మిషన్ భగీరథ కనెక్షన్ లేని ఇళ్లల్లోకి కొత్త కనెక్షన్లు ఇవ్వాలని తెలియజేసినారు.గత సంవత్సర కాలం నుండి 1వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు ఉన్నాయని.. నేను ఎన్నోసార్లు పేపర్ ప్రకటనలు ఇవ్వగా.. కొంతవరకు ఆనాడు ఉన్న ఏఈ మరమతులు చేయించడం జరిగింది.మిగతా లీకేజీలు ఇప్పటివరకు ముట్టుకోకుండా అలాగే గాలికి వదిలేయడం జరిగింది. పలుమార్లు ప్రస్తుత మున్సిపల్ ఏఈ అసిస్టెంట్ ఏఈలకు కూడా పైప్ లైన్ లీకేజీ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.. ఆయన వారు ఎలాంటి పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు.మున్సిపల్ అసిస్టెంట్ ఏఈ మాట్లాడుతూ నల్ల నీరు అలాగే వస్తుంది పైనుండే వస్తలేవు.. మీరెవరు మమ్మల్ని అడిగేందుకు వారి నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు అని తెలిపారు..

ఒక స్థానిక మాజీ కౌన్సిలర్ గా ప్రజల తరఫున మాట్లాడి పోరాడే హక్కు నాకు ఉంటది అని.. సమస్య వచ్చినప్పుడు కచ్చితంగా అధికారులను నిలదీసి అడుగుతా అని అన్నారు.. ఒక ప్రజా ప్రతినిధికే కాదు ప్రతి ఒక్క పౌరుడికి ప్రజల తరపున పొట్లాడి హక్కు ఉంటది అని తెలియజేశారు..

ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మేల్కొని మరమ్మతులు చేయించి వార్డు ప్రజలందరికీ నల్ల నీళ్లు అందించాలని కోరారు.. లేని యెడల బిందెలు పట్టుకొని 1వ వార్డు మహిళా అక్క చెల్లెల తో కలిసి మున్సిపల్ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు.

## సాయిబాబా దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణం

**- మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్**



**నర్సంపేట డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్‌లో సాయిబాబా దేవాలయం వద్ద చుట్టూ దాదాపు 300 మీటర్ల మేర డ్రైన్ టూ డ్రైన్ (మోరి నుండి మోరి వరకు) సిసి రెడ్డి నిర్మాణం పనులు ప్రారంభమైనాయి ఈ సందర్భంగా 22వ డివిజన్ మాజీ కౌన్సిలర్ నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం టెండర్ అయిన అభివృద్ధి పనులు ప్రారంభమైనాయి సాయిబాబా దేవాలయం చుట్టూ ఉన్న రోడ్లను మోరి నుండి మోరి వరకు పూర్తిస్థాయిలో మట్టి లేకుండా భక్తుల సౌకర్యార్థం ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పూర్తి సహకారం తో నిర్మాణం పనులు జరుగుతున్నాయని సాయిబాబా దేవాలయానికి వచ్చే భక్తులకు అరికాలకు మట్టి అంటకుండా రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోయ శ్రీనివాస్ వార్డ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కొంపెల్లి సాంబయ్య వెంగళ రాములు సంఘపు రమేష్ వెంగళ సదానందం కాంగ్రెస్ పార్టీ నాయకులు దండం రతన్ కుమార్, కటారి ఉత్తమ్ కుమార్, జీజుల కార్తీక్, వాజిద్, సాయిబాబా దేవాలయం కమిటీ సభ్యుడు దూపటి గురుసాయి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పర్వతగిరి సర్పంచ్



**పర్వతగిరి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి గ్రామ సర్పంచ్ చీదురు శంకర్,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అభినందించి శాలువాతో సత్కరించారు. ఇటీవల జరిగిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పర్వతగిరి అభ్యర్థులు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రాంచందర్,ఉపాధ్యక్షులు చనమాల నరసయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు నరెడ్ల సంతోష్,కందికట్ల అనిల్ పర్వతగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు క్రియాశీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షనర్స్ డే సీనియర్ పెన్షనరులు, ఫ్యామిలీ పెన్షనర్లకు సన్మానం

**రాయపర్తి డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని రాయపర్తి మండల పెన్షన్ దారుల సంఘం ఆధ్వర్యంలో సీనియర్ పెన్షనర్లు మరియు ఫ్యామిలీ పెన్షనర్లను బుధవారం ఘనంగా సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఉస్మాన్ రావుల భాస్కరరావు ఆధ్వర్యంలో తుమ్మల ఎల్లయ్య, పెదగొని ప్రేమనీల , సోమలక్ష్మి మురలాచారి నీ సీనియర్ పెన్షన్ దారులకు సన్మానం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఎండి ఉస్మాన్ మరియు రావుల భాస్కరరావు మాట్లాడుతూ డిఎస్ నకార ఆధ్వర్యంలో పెన్షనర్లు గౌరవప్రదంగా బ్రతికేందుకు 1982 డిసెంబర్ 17న సుప్రీంకోర్టులో సాధించిన ఘనవిజయం స్ఫూర్తిదాయకమైనదని పెన్షనర్లకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించిందని అన్నారు ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు ఆకుల నరేందర్ రావు, ఎండి రహీం ,ప్రేమలీల ,భాగ్యలక్ష్మి ఉప్పు రామ్మూర్తి తదితర సీనియర్ పెన్షనర్లు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి


**- ఏటూర్ నాగారం ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులో ఆధార్ సేవలు.**






**ఏటూర్ నాగారం డిసెంబర్ 17ప్రజా జ్యోతి :** ఏటూర్ నాగారం మండల కేంద్రంలోనీ స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఆధార్ సేవలు. ప్రజలకు అందుబాటులోకి రావడం జరిగింది. గత కొన్ని నెలలుగా మండల కేంద్రంలో ఆదార్ కేంద్రం లేకపోవడం తో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ప్రజల సమస్యలు పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వం ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసింది. ఆదార్ సేవలు అందుబాటులోకి రావడం తో గ్రామీణ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఆధార్ కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ఆదార్ నిర్వాకులు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆధార్ సేవలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం పలు ఏర్పాట్లు చేసింది. ముఖ్యమైన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ఆధార్ సేవలు ఆధార్ నమోదు కొత్త వారికి 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ నమోదు ఆధార్ లేని వారికి కొత్తగా నమోదు ఆధార్ అప్డేట్ సేవలు గ్రామాల్లో క్రింది వివరాలు మార్చుకోవచ్చు :పేరు సవరణ, చిరునామా మార్పు, జనన తేది సవరణ, ఫోటో అప్డేట్, ఫోన్ నంబర్ అప్డేట్, బయోమెట్రిక్ (వేలిముద్రలు, కంటి స్కాన్), ఆధార్ అప్డేట్ కేంద్రంలో గ్రామానికి సేవలు అందిస్తారూ ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులకు ఉపయోగపడతాయి మండల కార్యాలయం కేంద్రంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడం జరుగుతుంది. ఆధార్ సంబంధిత ఇతర సేవలు. ఆధార్ ప్రింట్. పీవిసి కార్డ్,ఈ ఆదార్ డౌన్లోడ్, ఆధార్ - బ్యాంక్ లింక్, ఆధార్ - రేషన్ కార్డు లింక్, ఆధార్ - మొబైల్ నంబర్ లింక్. అవసరమైన పత్రాలు : రేషన్ కార్డు. ఓటర్ ఐడీ. జనన ధ్రువీకరణ పత్రం. స్కూల్ బోనాఫైడ్. చిరునామా ధ్రువీకరణ పత్రం. లు తీసుకురావాలి.

## వాగ్దేవి కళాశాలలో ఉద్యోగ అవకాశాలపై వర్క్ షాప్



**వరంగల్ సిటీ, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి) :** వరంగల్ నగరంలోని బొల్లికుంటలో గల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో బుధవారం ఏం.ఎస్.ఎం.ఈ మరియు ఈ.డి సెల్ వారు సంయుక్తంగా ఈ.సి.ఈ డిపార్ట్మెంట్ ఆద్వర్యంలో విద్యార్థులకు వెరీ లార్జ్ స్కేల్ ఇంటిగ్రేషన్ సాంకేతికపై అవగాహన మరియు ఉద్యోగ అవకాశాలపై ఒక రోజు సదస్సు (వర్క్ షాప్) నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విదార్థులకు వెరీ లార్జ్ స్కేల్ ఇంటిగ్రేషన్(వి.ఎల్.ఎస్.ఐ) సాంకేతికపై వక్త చిలువుల కస్తూరి అవగాహన కల్పించడమైనది. వి.ఎల్.ఎస్.ఐ ఉద్యోగ మార్కెట్ సెమీకండక్టర్ టెక్నాలజీ పట్ల మక్కువ ఉన్న ఫ్రెషర్లకు ఆశాజనకమైన అవకాశాలను అందిస్తుంది. వారి సాంకేతిక నైపుణ్యాలను పెంచుకోవడం, ఆచరణాత్మక ప్రాజెక్టులను చేపట్టడం, పరిశ్రమ నిపుణులతో నెట్వర్కింగ్ చేయడం మరియు ఇంటర్వ్యూలకు శ్రద్ధగా సిద్ధం కావడం ద్వారా, ఫ్రెషర్లు వి.ఎల్.ఎస్.ఐ ఉద్యోగాలను పొందడంలో విజయం సాధించడానికి తమను తాము సిద్ధం చేసుకోవచ్చు. బలమైన సాంకేతిక చతురత మాత్రమే కాకుండా, అనుకూలత, జట్టుకృషి, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరియు సాంకేతికత పట్ల నిజమైన మక్కువను ప్రదర్శించే అభ్యర్థులను యజమానులు కోరుకుంటారు. సరైన విధానం మరియు మనస్తత్వంతో, ఫ్రెషర్లు వి.ఎల్.ఎస్.ఐ యొక్క డైనమిక్ ప్రపంచంలో ప్రతిఫలదాయకమైన కెరీర్ ప్రయాణాన్ని ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సి ఈ విభాగాధిపతి డా.సుదీర్ రాజా, ఈ డి సెల్ కో ఆర్డినేటర్ బి సంతోష్ కుమార్ మరియు అధ్యాపకులు హాజరయ్యారు.

## ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏసిపి శ్రీనివాస్ నాయుడు

### భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

గుండాల, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి): మూడవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గుండాల మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఏసిపి శ్రీనివాస్ నాయుడు బుధవారం సందర్శించారు. పోలింగ్ నిర్వహణకు తీసుకున్న భద్రతా ఏర్పాట్లను ఆయన



పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ఎన్నికలు ప్రశాంతంగా,స్వేచ్ఛాయుతంగా జరిగేలా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాలు

### 80 ఏళ్ల వయస్సులోనూ ఓటు హక్కు వినియోగించుకున్న పెద్దాయన

గుండాల, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి): గుండాల మండలంలోని రామారం గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం నుంచే ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 80



సంవత్సరాల వయస్సు గల ఓ పెద్దాయన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసి ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలిచారు. వృద్ధాప్యం,శారీరక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఓటు వేయడం ప్రతి పౌరుని బాధ్యత అనే సందేశాన్ని ఆయన చాటిచెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తుండగా, భద్రతా ఏర్పాట్లు కూడా కట్టుదిట్టంగా చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.గ్రామంలో పోలింగ్ శాతం మరింత పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధురాలు

గుండాల, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గుండాల మండలంలో ఓ వృద్ధురాలు పోలింగ్ కేంద్రానికి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధాప్యం ఉన్నప్పటికీ ఓటు వేసి ప్రజాస్వామ్యంపై ఉన్న బాధ్యతను చాటుకున్నారు. ఆమె ఇతరులకు ఆదర్శంగా నిలిచింది.

## రామారం గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్

గుండాల డిసెంబర్ 17(ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ రామారం గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని తెలిపారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, అభివృద్ధి కోరుకునే అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని ఆయన ఆకాంక్షించారు.

## ముత్తవరపు సురేష్ కుమారి కుటుంబం హ్యాట్రిక్‌తో విజయం

### కాపుగల్లు గ్రామ ఉపసర్పంచ్ గా ముత్తవరపు సురేష్ కుమారి

కోదాడ టౌన్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ముత్తవరపు సురేష్ కుమారి కుటుంబం మరోసారి ఘన విజయం సాధించారు. వరుసగా మూడోసారి ప్రజల మద్దతుతో హ్యాట్రిక్ విజయం నమోదు చేస్తూ 9వ వార్డు మెంబర్ స్థానాన్ని కైవసం చేసుకుని ఉపసర్పంచ్ గా ఎన్నికైనారు. గత రెండు పర్యాయాలుగా ముత్తవరపు సురేష్ కుమారి కుమారుడు ముత్తవరపు మురళి వార్డు మెంబర్ గా గెలుపొందారు.



గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే తమ లక్ష్యమని ముత్తవరపు సురేష్ కుమారి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల తరపున పోరాడతామని ఆమె పేర్కొన్నారు. గతంలోనూ కుటుంబ సభ్యులు ప్రజాప్రతినిధులు గా పనిచేసి ప్రజల్లో మంచి పేరు సంపాదించారని గ్రామస్తులు వెల్లడించారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయిలో మరింత బలం చేకూర్చిందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.
ఫలితాలు వెలువడిన వెంటనే గ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులు, అభిమానులు ముత్తవరపు సురేష్ కుమారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## స్వర్గీయ బాణాల వెంకట రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తాం

### పేద వర్గాలకు, పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

### వాగ్దేవి విద్య సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి

కోదాడ టౌన్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి): పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే తపనతో, పేద వర్గాలకు ఎల్లప్పుడూ బాసటగా నిలబడిన స్వర్గీయ బాణాల వెంకటరెడ్డి ఆశయ



సాధనకు నిరంతరం కృషి చేస్తామని వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అన్నారు. వెంకట రెడ్డి ఎనిమిదవ వర్ధంతిని రేస్ ఐఐటి, , రేస్ రెసిడెన్షియల్ బాలికల మరియు, వాగ్దేవి ఇంటర్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట రెడ్డి సతీమణి విద్యాసంస్థల చైర్మన్ వసంత వెంకటరెడ్డి, కుమార్తె డాక్టర్ బాణాల స్వేచ్ఛతో కలిసి పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు.వెంకట రెడ్డి లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ జిల్లా మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ మాట్లాడుతూ....ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి తన ప్రజ్ఞ పాటవాలతో విద్యాసంస్థలను స్థాపించి తక్కువ ఫీజు తో ఎందరో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి జీవితాలకు ఉన్నత బాటలు ఏర్పరచిన గొప్ప విద్యావేత్త అన్నారు. .మారుమూల ప్రాంతాలకు కూడా విద్య వ్యవస్థను పటిష్టం చేయగలిగితే, అనేక మందికి విద్యను నేర్పించగలిగితే తాను అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని విద్యా వ్యవస్థలపై తన మార్గాన్ని మళ్ళించాడు. విద్యా వ్యవస్థలను స్థాపించి తక్కువ ఫీజులను ఆర్జించి, అనేక వందలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించారూ,తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుతున్న క్రమంలో అనుకోని మృత్యువు ఆయనను కబలించింది అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది ఉయ్యాల నరసయ్య, డాక్టర్ సురేష్, నరసింహా రావు, సిరికొండ శ్రీనివాస్, మధు, శివ శంకర్, లక్ష్మయ్య, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమానికి ఐఏఎల్ కృషి

### ఐ ఏ ఎల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కోదాడ టౌన్,డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి): న్యాయవాదుల సంక్షేమానికి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లయర్స్ కృషి చేస్తుందని ఆ సంఘ కేంద్ర కమిటీ సభ్యుడు ఓరుగంటి నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల నరసింహారావులు తెలిపారు. బుధవారం కోదాడ పట్టణం కోర్టు ఆవరణలో ఐఏఎల్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుతం న్యాయవాదులకు అందుతున్న నగదు రహిత వైద్య సేవలు 2 లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచి కుటుంబ సభ్యులందరికీ వర్తింపజేయాలని, మరణించిన న్యాయవాది కుటుంబానికి ప్రభుత్వం అందించే 10 లక్షల రూపాయల సహాయాన్ని 20 లక్షల



రూపాయలకు పెంచడంతోపాటు సీనియర్ న్యాయవాదులకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శరత్ బాబు, హనుమంతరావు, చలం, శ్రీధర్, కెవి, నవీన్, దావీద్, మురళి, బాలయ్య, నాగరాజు, మంద వెంకటేశ్వర్లు, కోదండపాణి, ఏజిపి సంపేట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## తొగర్రాయి గ్రామానికి ఉప సర్పంచ్ గా అమెర బోయిన ఉమామహేశ్వరి శ్రీనివాస్ యాదవ్

కోదాడ టౌన్,డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిధి లోని తొగర్రాయి గ్రామంలో మొత్తం 12 వార్డులకు 7 వార్డులు బిఆర్ఎస్ సొంతం చేసుకోగా 5 వ వార్డ్ సభ్యురాలుగా విజయం సాధించిన అమెరబోయిన ఉమామహేశ్వరి శ్రీనివాస్ యాదవ్ గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికయింది. ఈ సందర్భంగా పలువురు ఆమెను బుధవారం అభినందించారు. తదుపరి ఆమె మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి ఉప సర్పంచ్ గా ఎన్నుకునేందుకు సహకరించిన గ్రామస్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంగల లక్ష్మీనారాయణ (మాజీ సర్పంచ్) , బాలేబోయిన వేలాద్రి ,గాయం శ్రీనివాస్ రెడ్డి , పూసపాటి రామారావు, గ్రామ పెద్దలు వార్డు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బియ్యం అందజేత

ఆలేరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో తొమ్మిదవ వార్డులో ఇటీవల చనిపోయిన కొవ్వూరు సత్తయ్య కుటుంబాన్ని బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత పరామర్శించి బుధవారం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏజస్, ఎగ్గిడి శ్రీశైలం, మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మల్లెల శ్రీకాంత్, అనిల్ ,సిద్ధులు ,శ్రీనివాస్ ,పాండు, సంపత్, లోకేష్ ,భాస్కర్ ,సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.





## ఆరెగూడెం సర్పంచ్ గా దివ్య మకర జ్యోతి కార్తీక్

ఆలేరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి స్థానిక ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా బెదరబోయిన దివ్య మకర జ్యోతి కార్తీక్ గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో సమస్యలు రాకుండా చూసుకుంటానన్నారు. నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## ముత్తిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ గా బుడిగ బాలరాజు

ఆలేరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మూడో విడత స్థానిక ఎన్నికలు నిర్వహించగా మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా బుడిగ బాలరాజు గెలుపొందారు. సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిపై 256 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో గ్రామంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా ఉండి గ్రామ సమస్యలను తీరుస్తామన్నారు. నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు



## సీతారాంపురంలో ఓటు హక్కు వినియోగించుకున్న హైకోర్టు అడ్వకేట్ ఎం.ఏ. రహీం

గుండాల, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి): గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ




పంచాయతీ ఎన్నికల్లో హైకోర్టు అడ్వకేట్ ఎం.ఏ. రహీం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది అని,ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు వేయాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనల మేరకు నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు.గ్రామాభివృద్ధి కోసం అర్హులైన అభ్యర్థులను ఎన్నుకోవడంలో ఓటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## ఎర్రజెండా నాయకునికి నేతల నివాళులు

తుంగతుర్తి, డిసెంబర్ 17,(ప్రజా జ్యోతి): కమ్యూనిస్టు ఉద్యమానికి జీవితాంతం అంకితమై, పేదల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఎర్రజెండా నాయకుని మృతి పట్ల పలువురు నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మద్దిరాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి కామ్రేడ్ మూరగుండ్ల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో



ఆయన పార్థివదేహానికి మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం,తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ బుధవారం ఆయన నివాసంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...కార్మికులు, రైతులు, పేదల సమస్యలపై నిరంతరం పోరాడిన నిజమైన ప్రజా యోధుడ ని కొనియాడారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో ఆయన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మీసాల వెంకన్న ఇటీవల మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు మార్చడం అవివేకం

### చింతకుంట్ల వెంకన్న: వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

తుంగతుర్తి, డిసెంబర్ 17,(ప్రజా జ్యోతి): యుపీ ఏ వన్ ప్రభుత్వం హాయంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజల కోసం తీసుకొచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చాలని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం



ఆయన విలేకరులతో మాట్లాడుతూ... దేశ స్వతంత్రం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా సత్యాగ్రహం అహింస పద్ధతులతో బ్రిటీష్ వారితో పోరాడి దేశానికి స్వతంత్రం తెచ్చిన మహనీయుని పేరును తొలగించడం నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి తగదని అన్నారు.స్వాతంత్ర పోరాటంలో పాల్గొనకుండా బ్రిటిష్ వారికి తొత్తులుగా వ్యవహరించిన చరిత్ర బిజెపి మాతృసంస్థ అయినా ఆర్ఎస్ఎస్ కు ఉందన్నారు.కానీ దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీని పేరు లేకుండా చేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందన్నారు. మతం ద్వారా ప్రజల మధ్యన వైశ్యమ్యాలు రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచనలను విరమించుకొని జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మాగాంధీ పేరును యధావిధిగా అమలు చేయాలని కోరారు.

## తీర్మలాపురంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఘనవిజయం

### గ్రామాభివృద్ధే లక్ష్యంగాపనిచేస్తా: సర్పంచి కిషన్ రావు

చింతపల్లి డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి) నల్గొండ జిల్లాలోని మూడో విడత స్థానిక సంస్థ ఎన్నికలు రసవత్తరంగా మారింది.కొన్ని పంచాయతీలో అభ్యర్థుల మధ్య నువ్వానేనా అన్నట్లు





లెక్కింపు సాగింది.చింతపల్లి మండలం తీర్మలాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఉజ్జిని కిషన్ రావు ఘనవిజయం సాధించారు.దింతో గ్రామంలోని పండగ వాతావరణం నెలకొంది.కిషన్ రావు సర్పంచిగా విజయం సాధించడంతో యువకుల్లో కొత్తఉత్సాహం కనపడింది.తీర్మలాపురం గ్రామంలో ధర్మమే గెలిచిందంటు యువకులు నినాదాలతో గ్రామం మారుమ్రోగింది.తన విజయానికి ప్రధానపాత్ర పోషించిన ఓటర్ మహాశ్రేయులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తుల నమ్మకం వోమ్ముకాకుండా గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ప్రజాసేవ చేస్తానని తెలిపారు.

## ఆంగ్ల విభాగంలో కుమ్మరి కృష్ణ ప్రసాద్ కు డాక్టరేట్ ప్రధానం



నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 17 (ప్రజా జ్యోతి) తెలంగాణ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగంలో ప్రొఫెసర్ రమణాచారి పర్యవేక్షణలో పరిశొధక విద్యార్థి కుమ్మరి కృష్ణ ప్రసాద్ "సెల్ఫ్, సొసైటీ అండ్ ద మిడిల్ క్లాస్ ఇన్ ద సెలెక్టెడ్ నావల్స్ ఆఫ్ మంజు కపూర్" అనే అంశంపై సమర్పించిన సిద్ధాంత గ్రంథం పై ఈరోజు మౌఖిక పరీక్ష జరిగింది.ఈ మౌఖిక పరీక్షకు ఎక్సటర్న ల్ఎగ్జామినర్ గా ఈ ఎఫ్ ఎల్ యు, హైద్రాబాద్ నుండి ప్రొఫెసర్ సోన్బా సాల్వే హాజరై సిద్ధాంత గ్రంధాన్ని సమీక్షించి కుమ్మరి కృష్ణ ప్రసాద్ కు పీహెచ్డీ అవార్డు ప్రధానం చేయాల్సిందిగా విశ్వవిద్యాలయ అధికారు లకు సూచించినారు.ఈ మౌఖిక పరీక్ష లో డీన్ ప్రొఫెసర్ లావణ్య, హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంటు డాక్టర్. సమత బోర్డ్ ఆఫ్ స్టడిస్ డాక్టర్ కె.వి.రమణ చారి, ఫ్యాకల్టీ డాక్టర్ స్వామి రావు, డా.జ్యోత్న, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీహెచ్డీ సాధించిన కుమ్మరి కృష్ణ ప్రసాద్ ని వైస్ ఛాన్సలర్ ఆచార్య టీ.యాదగిరి రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.యాదగిరి, పరీక్షల నియంత్రణ అధికారి కె.సంపత్ కూమార్ ప్రత్యేకంగ అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి కుటుంబానికి డీసీసీ నేత వెల్మ భాస్కర్ రెడ్డి పరామర్శ



నిజామాబాదు రూరల్: డిసెంబర్, 17 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలం కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి సతీమణి ఇటీవల మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి బుధవారం సంజీవరెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ లతా భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్, నిజామాబాద్ యూత్ జనరల్ సెక్రటరీ ఆకాశ్ రెడ్డి, లింగారెడ్డి, రామచందర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. వారు మృతాత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

### ప్రతిష్టాత్మకమైన ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో

## చోటు దక్కించుకున్న డాక్టర్ బాలు

- తలసేమియా చిన్నారుల కోసం చేస్తున్న రక్తదాన సేవలకు గుర్తింపు



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 17. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు ప్రతిష్టాత్మకమైన ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 2023-24,2024-25 సంవత్సరాలలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు గాను ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కిందని తెలియజేశారు.భారతదే శంలోనే మొట్టమొదటిసారిగా ఈ గుర్తింపు రావడం జరిగిందని దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను తలసేమియా వ్యాధితో బాధపడు తున్న చిన్నారుల కోసం నిర్వహిస్తామని అన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వాహనంలో ఆసుపత్రికి తరలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

- మానవత్వం చాటిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 17. (ప్రజాజ్యోతి) నిజాంసాగర్ – మాగి మధ్యలో జరిగిన ఆటో, బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మానవత్వంతో స్పందించి వాహనంలో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 2.00 గంటలకు వివిధ మండలాల్లో కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించేం దుకు జిల్లా కలెక్టర్ వెళ్తుండగా, మార్గమధ్యలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పెద్ద కోడ్‌పగల్‌లో ఓటు వేసి తిరిగి వస్తున్న సమయంలో ఆటో, బైక్ ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది.ప్రమాదాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తికి తక్షణ సహాయం అందించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా వాహనంలో సమీప ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు.

## రాజంపేటలో పెద్దపులి భయం



రాజంపేట డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని దోమకొండ, అంబర్పేట, కాచాపూర్, పెద్ద మల్లారెడ్డి, సంగమేశ్వర్ గ్రామాల్లో గత వారం రోజులుగా పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. ఈ గ్రామాల్లో కలిపి ఐదు లేగ దూడలను పెద్దపులి చంపినట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న రాజంపేట మండలంలోని అన్నారం, కొండాపూర్, గుండారం, ఎల్లారెడ్డిపల్లి, గుడి తండా, షేర్ శంకర్ తండా, ఎల్లమ్మ తండా గ్రామాలు దట్టమైన అడవి ప్రాంతంలో ఉండటంతో అక్కడి ప్రజలు ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు. పశువులను ఇంటి వద్దే కట్టుకోవాలని, సాయంత్రం ఐదు గంటల తర్వాత అటవీ ప్రాంతాలకు వెళ్లవద్దని హెచ్చరించారు. పెద్దపులి కదలికలు గమనించిన వెంటనే అటవీ అధికా రులకు సమాచారం అందించాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బాబా కోరారు.

## ప్రజాసేవలో పోలీస్.. ఓ మానవీయ క్షణం..

కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 17. (ప్రజాజ్యోతి) మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ రోజు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓ వృద్ధురాలు నడవలేక ఇబ్బంది పడుతోంది. ఓటు హక్కు వినియోగించుకోవా లనే తపన ఉన్నా, శరీరం సహకరించడం లేదు.ఈ దృశ్యాన్ని గమనించిన జిల్లా ఎస్పీ స్పెషల్ టీంలో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ఎస్ఐ అహ్మద్ హుస్సేన్ వెంటనే స్పందించారు. మాటల్లో ధైర్యం నింపి, వీల్‌చైర్ తీసుకొచ్చి ఆ వృద్ధురాలిని సురక్షితంగా పోలింగ్ కేంద్రం లోపలికి తీసుకెళ్లారు.ఆ వృద్ధురాలి ముఖంలో కనిపించిన చిరునవ్వే ఈ సేవకు ఫలితం.తనకు ఓటు కన్నా విలువైనది ఏదీ లేదని అలాంటి ఓటు హక్కు వినియోగించుకున్నాను అన్న తృప్తి ఆమె కళ్లలో కనిపించింది.ఈ సంఘటన కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ భద్రతతో కూడిన ఎన్నికలు జరపటంతో పాటు ప్రజాసేవలో మానవీయ తను కూడా చాటుకున్నారు.



## 5 వేల జీతం కోసం లక్షల ఖర్చు? సర్పంచ్ ఎన్నికల వెనుక అసలు లెక్కలు

ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం




నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 17 (ప్రజా జ్యోతి) గ్రామపంచా యతీ సర్పంచ్‌కు నెలకు వచ్చే జీతం కేవలం ₹5 వేలే. అయినా సరే ఈ పదవికోసం సర్పంచ్ అభ్యర్థులు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ప్రచారం, ర్యాలీలు, భోజనాలు, వాహనాలు, బ్యానర్లు–ఫ్లెక్సీలు ఇలా చూస్తే ఖర్చు పరిమాణం కోట్ల మాట కాకపోయినా లక్షలు దాటుతోంది. మరి ప్రశ్న ఒక్కటే... ఇంత ఖర్చు ఎందుకు?జీతం కాదు – పదవి అధికారమే ఆకర్షణస ర్పంచ్ పదవితో వచ్చే అసలు ఆకర్షణ జీతం కాదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గ్రామపంచాయతీ నిధులు, అభివృద్ధి పనుల అమలు, కాంట్రాక్టులు, కమిటీల్లో సభ్యత్వం వంటి అంశాల్లో సర్పంచ్ కీలక పాత్ర పోషిస్తారు. రోడ్లు, డ్రైనేజీ, భవన నిర్మాణాలు, నీటి సరఫరా పనులు మొదలైన వాటిలో నిర్ణయాధి కారం ఉండటం వల్ల ఈ పదవికి ప్రాధాన్యం పెరిగింది.అధికా రంతో వచ్చే ప్రభావంగ్రామంలో ఏ పని జరగాలన్నా సర్పంచ్ అనుమతి, సిఫారసు అవసరమయ్యే పరిస్థితి ఉంటుంది. అధికా రులతో నేరుగా సంబంధాలు, మండల–జిల్లా స్థాయి నేతలతో పరిచయాలు పెరుగుతాయి. దీంతో వ్యక్తిగతంగా రాజకీయ బలం పెరగడంతో పాటు గ్రామంలో "నాయకుడు"గా గుర్తింపు లభిస్తుంది.సామాజిక గుర్తింపు – రాజకీయ భవిష్యత్తుచాలా మందికి సర్పంచ్ పదవి రాజకీయ ప్రయాణానికి మొదటి మెట్టు. రేపు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎమ్మెల్యే స్థాయికి ఎదగాలంటే గ్రామస్థాయి పదవి కీలకంగా మారుతోంది. గ్రామంలో సామాజిక గుర్తింపు, మాటకు విలువ పెరగడం కూడా ఈ పోటీకి కారణంగా మారుతోంది.సేవ చేయాలనే ఉద్దేశమా?అందరూ లాభాల కోసమే పోటీ పడుతున్నారు అనడం సరైంది కాదని కొందరు అభిప్రాయపడుతున్నారు. నిజంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ముందుకు వచ్చే వారు కూడా ఉన్నారు. అయితే అధిక ఖర్చులు, తీవ్ర పోటీ వాతావరణం వల్ల సేవా భావం వెనుకబడుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఖర్చు–ప్రజాస్వామ్యానికి ముప్పా?ఎన్నికల్లో భారీగా ఖర్చు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని సామాజిక కార్యకర్తలు అంటున్నారు. డబ్బున్న వారికే అవకాశం, సామాన్యులకు రాజకీయాల్లో స్థానం లేకుండా పోతుందన్న ఆందోళన వ్యక్తమ వుతోంది.చివరికి ప్రశ్న ఇదే...5 వేల జీతం కోసం కాదు... అధికారం, ప్రభావం, రాజకీయ భవిష్యత్తు, సామాజిక గుర్తింపే సర్పంచ్ పదవిని విలువైనదిగా మారుస్తున్నాయి. అయితే ఈ అధికారాన్ని వ్యక్తిగత లాభాలకు కాకుండా గ్రామ ప్రజల సంక్షేమానికి వినియోగించినప్పుడే ప్రజాస్వామ్యం సార్థకమవు తుందని మేధావులు సూచిస్తున్నారు.

## చౌట్పల్లిలో అయ్యప్ప స్వామిల లక్ష ధర్మ శాస్త్రి ల పూజ



కమ్మర్పల్లి డిసెంబర్ 17,ప్రజా జ్యోతి. తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగ అయ్యప్పస్వామి ప్రీతి కొరకు లక్ష ధర్మశాస్త మహామంత్ర యజ్ఞం చౌటుపల్లి కోటిలింగాల గుట్ట వద్ద జరిగింది భువన గంగాప్రసాద్ దీక్షితులు వేద పండితుల బృందం వైదిక నిర్వహణలో జరిగింది వివిధ ప్రాంతాలనుండి వచ్చిన అయ్యప్ప స్వామి దీక్ష పరులు పాల్గొన్నారు అనంతరం పడి పూజ భిక్ష సమర్పణ అన్న ప్రసాదం అందించారు.

### ఓటు హక్కును వినియోగించుకున్న

## మాజీ ఏమ్మెల్యే అన్నపూర్ణమ్మ



కమ్మర్ పల్లి డిసెంబర్ 17,ప్రజా జ్యోతి. మూడవ విడత ఎన్నిక లో భాగంగా బుధవారం రోజన మాజీ ఏమ్మెల్యే అన్నపూర్ణమ్మ తమ ఓటు హక్కు ను వినియోగించు కున్నారు. కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామ నికి చెందిన మాజీ ఏమ్మెల్యే అన్నపూర్ణమ్మ, బీజేపీ నియోజకవర్గఇంచార్జి మల్లికార్జునరెడ్డీ లు వినియోగించు కున్నారు.

## భార్యాభర్తలు ఒకటై ఓ ప్రాణాన్ని నిలిపారు



సదాశివనగర్ డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి) భార్యాభర్తలు ఒకటై ఓ నిండు ప్రాణాన్ని కాపాడారు. ఆపదలో ఉన్న ఎదుటివారికి అత్యవసర సమయంలో భార్య భర్తలు రక్తం దానం చేశారు. రక్తదానం చేస్తే ఆ భగవంతుడు తమ వెన్నంటే ఉంటాడనే నమ్మకంతో భార్య భర్తలు బుధవారం రక్తదానం చేయడానికి ముందుకొచ్చారన్నారు. సమయంలో ఓ మహిళకు ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు దీకొండ రోజా శ్రీధర్ భార్యాభర్తలు రక్తదానం చేశారు. ఈ సందరేగా జిల్లా బ్లడ్ డోనర్స్ జనరల్ సెక్రెటరీ మోసర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ శ్రీధర్ రోజా దంపతులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## సర్పంచ్‌కు ఘనంగా సన్మానం



సదాశివనగర్ డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం మోడేగాం గ్రామ సర్పంచ్ గా బారాస బలపరిచిన అభ్యర్థి గౌడెల్లి గంగాధర్ గెలుపొందడంతో ఆయనకు బారాస మండల నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందరేగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజలు, గ్రామస్తులు నీ పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం మీరు పోరాడితేనే అటు పార్టీకి ఇటు మీకు వ్యక్తిగతంగా ప్రజల్లో గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. వచ్చేది మన ప్రభుత్వమేనని గ్రామ ప్రజలు ఆశించిన విధంగా అభివ ృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ మాజీ ఎంపీపీ అనసూయ రమేష్, సదాశినగర్ సింగల్ విండో చైర్మన్ కమలాకర్ రావు, పద్మాజివాడి భాస్కరరావు, బుచ్చిరెడ్డి, వడ్డేపల్లి మల్లయ్య, కిషన్ రావు, బలవంతరావు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ న్యాయవాది



ఎల్లారెడ్డి, డిసెంబర్- 17(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది సతీష్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం సాయంత్రం వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంతో గోపాల్పేట్ వైపుకు ప్రయాణిస్తుండగా ధర్మారెడ్డి గ్రామ శివారు వద్ద ఒక్కసారిగా కారు ఢీకొనడంతో న్యాయవాది సతీష్ ద్విచక్ర వాహనం నుండి కింద పడిపోయారు. ప్రమాదాన్ని గమనించిన కారు వాహనదారుడు హుటాహుటిన తన వాహనంలో ఎల్లారెడ్డిలో గల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి పట్టణ బారాస అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి న్యాయవాది సతీష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.

### ట్రాక్టర్ యూనియన్

## ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు సన్మానం



రామారెడ్డి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రం ఇసనపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన పల్లెపోరు ఎన్నికలలో ప్రత్యర్థులపై గ్రామ ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలిచిన నూతన సర్పంచ్ దోకి లచ్చయ్య, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్,లను ఈసన్నపల్లి ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు రెడ్డి మైపాల్,ఎర్ర శ్రీకాంత్ కోశాధికారి,ఎడ్ల రాజయ్య, బొంపల్లి రాజు, ముచ్చ మహేందర్, లింగాపురం రవి, తదితరులు నూతనంగా ఎన్నికైన వారికి ఘనంగా శాలువాలతో సత్కరించి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆ మండలాలలో పెద్ద పులి సంచారం



రామారెడ్డి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) మాచారెడ్డి అటవీ క్షేత్ర పరిధిలోని మాచారెడ్డి తో పాటు, రామారెడ్డి, దోమకొండ, బిబిపేట్, పాల్వంచ మండలాల ,గ్రామాల ప్రజలలు అప్రమత్తంగా ఉండాలని, పెద్దపులి సంచరించడం నిర్ధారణ జరిగిందని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ మీ యొక్క గ్రామాల అటవీ ప్రాంతాలు మరియు వ్యవసాయ క్షేత్రాలలో పెద్దపులి సంచరిస్తున్నట్లు నిర్ధారణ అయినందున ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, అటవీలోకి వెళ్లకూడదని, సాయంత్రం ఐదు గంటల నుండి ఉదయం 7 గంటల వరకు వ్యవసాయ భూముల్లో తిరగకూడదని, పశువులను రాత్రిపూట వ్యవసాయ క్షేత్రాలలో ఉంచరాదని పగలు ఒంటరిగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్ళకూడదు అని తెలియజేయడమైనది. మీకు ఎక్కడైనా పులి గాని దాని ఆనవాళ్లు, గాని కనిపించిన లేదా మీ యొక్క పశువులపై పులి దాడి చేసినట్లు గుర్తించిన వెంటనే సంబంధిత అటవీ శాఖ అధికారులకు లేదా పోలీసు వారికి తెలియజేసి తగిన నష్టపరిహారం పొందవలసిందిగా కోరారు. పులికి నష్టం కలిగించే విధంగా మీ యొక్క వ్యవసాయ క్షేత్రాలలో కరెంటు వైర్లు గాని, ఉచ్చులు గాని, పెట్టిన లేదా ఎలాంటి విష ప్రయోగం చేసిన అటవీ చట్టం ప్రకారం శిక్ష అర్హులు అవుతారని, అన్నారు. పులి కనిపించిన ఎడల లేదా సమాచారం తెలిసిన ఈ యొక్క క్రింది నెంబర్లకు 8555830266, 9490411547, 7981949524,తెలుపవలసిందిగా ఫారెస్ట్ అధికారులు తెలిపారు.



# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్






కొండపాక, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) : -కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగింది. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించగా, అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టారు.జిల్లా కలెక్టర్ హైమావతి పోలింగ్ సమయంలో పలు కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సరళిని దగ్గరుండి పరిశీలించారు.ఇదే సందర్భంగా సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి దుద్దెడ గ్రామంలో ఎన్నికల సర్వే నిర్వహణను పరిశీలించారు. శాంతిభద్రతల పరంగా తీసుకుంటున్న చర్యలను సమీక్షించి, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.పోలింగ్ శాతం విషయానికి వస్తే, కొండపాక మండలంలో 89 శాతం, కుకునూరుపల్లి మండలంలో 90 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అధిక శాతం పోలింగ్ నమోదు కావడం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేయగా, ప్రజలు ప్రజాస్వామ్య పండుగలో ఉత్సాహంగా పాల్గొన్నారని పేర్కొన్నారు.

## ప్రశాంతంగా మూడోవ విడత పంచాయతీ ఎన్నికలు

- 17 గ్రామాలకు ముగ్గురు సర్పంచులు, 35 వార్డు మెంబర్లు ఏకగ్రీవం
- 14 గ్రామాలలో 59 మంది సర్పంచులు, 105 వార్డులకు 256 మంది అభ్యర్థుల పోటీ
- 88.87 శాతం పోలింగ్ నమోదు - పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు







హుస్నాబాద్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ మండలంలోని పలు గ్రామాలలో మూడోవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. ఎన్నికల నిబంధనల ప్రకారం ఒంటిగంట వరకు ఎన్నికల కేంద్రంకు చేరుకున్న ఓటర్లకు పోలింగ్ చిట్టీలు ఇచ్చి.. క్యూ లైన్ లో ఓటు నమోదుకు అనుమతిచ్చారు. కాగా హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామాలలో ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవం కాగా 14 గ్రామాలలో 59 మంది ఎన్నికల బరిలో నిలవగా.. అదేవిధంగా మండలంలోని గ్రామాలలో 35 వార్డు మెంబర్ లు ఏకగ్రీవం కాగా 105 వార్డులకు 256 వార్డు మెంబర్ అభ్యర్థులు బరిలో నిలువగా ఎన్నికలు నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ లోకి పోలింగ్ చిట్టి మినహా సెల్ ఫోన్ ఇతరత్రా వస్తువులను అనుమతించలేదు. ఓటు హక్కు వినియోగించుకునే వృద్ధులకు వీల్ చైర్ ను సమకూర్చారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు త్రాగునీటి సౌకర్యం, వైద్య శిబిరం తోపాటు తదితర సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 గంటల వరకు మందకోడిగా సాగి 3280 ఓట్ల నమోదుతో 19.59 శాతం, 11 గంటల వరకు వేగం పుంజుకోని 9747 ఓట్ల నమోదుతో 58.22 శాతం, ఒంటిగంట వరకు 14671 ఓట్లు నమోదుతో 88.87 శాతం పోలింగ్ నమోదయింది.పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతిష్టమైన పోలీస్ బందోబస్తు:మూడో విడతలో భాగంగా హుస్నాబాద్ మండలంలోని పలు గ్రామాలలో ఏసిపి సదానందం, సిఐ కొండ్ర శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మారెడ్డి లు పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ భద్రతను పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు.

## పదవ తరగతి ప్రత్యేక తరగతులను పర్యవేక్షించిన మండల విద్యాధికారి గజ్జల కనకరాజ్




దౌల్తాబాద్, డిసెంబర్ 17: ( ప్రజా జ్యోతి ) పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించిన మండల విద్యాధికారి గజ్జల కనకరాజు. బుధవారం మండల పరిధిలోని ఇందుప్రియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతుండడంతో విద్యార్థులు కష్టపడి చదవాలని ప్రతి విద్యార్థికి ఇది తొలి మెట్టు అని అన్నారు. విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని 10/10 మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉదయం పిల్లలను లేపి చదివించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో నర్సింలు, రాజయ్య, సుధాకర్, మైపాల్, సిఆర్పి కుమార్ పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, డిసెంబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్ ) మండలం హుగ్గెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మధు తండ్రి ఆయుధాల నాగన్న మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వారి నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యేతో పాటుగా ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, హోతి బి గ్రామ సర్పంచ్ మచ్చేందర్,హుగ్గెల్లి మాజి ఎంపీటీసీ రాములు మాజి సర్పంచ్ లు చిన్న రెడ్డి,జగదీష్ ,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, తదితరులు ఉన్నారు.



### గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల విజయోత్సవ ర్యాలీలు ఊరేగింపులు, టపాకాయలు, కాల్చడం లాంటి చర్యలకు అనుమతి లేదు

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్



కల్హేర్. 17. డిసెంబర్ ప్రజా జ్యోతి . సంగారెడ్డి జిల్లాలోనిమండల కేంద్రమైన సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ ప్రాంతంలోని ఒకే ఒకే గెలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి కి లోబడి ఉండాలి. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై చట్టపర మైన చర్యలు ఉంటాయని హెచ్చరిక విజయోత్సవ ర్యాలీలు ఊరేగింపులు కొరకు సంబంధిత అధికారులు నిర్దేశించిన తేదీల్లో మాత్రమే జరుపుకోవాలి లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు మరియు ఎలాంటి అసాంఘిక చర్యలు చోటుచేసుకోకుండా చూసేందుకు పోలీస్ ధికారులు మరియు సిబ్బంది విధుల్లో ఉన్నారు అభ్యర్థులకు, గెలిచిన వారిని ఉద్దేశించి ముఖ్య సూచనలు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పనిసరిగా పాటించాలి. ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చటం, ఊరేగింపులకు ఎలాంటి అనుమతి లేదు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు పూర్తిగా నిషేధం.జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని, గొడవలు అల్లర్లు సృష్టించే వారిని, నిబంధనలకు విరుద్ధంగా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించే వారిపై రిమాండ్ లోకి తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. ర్యాలీలు లేదా ఊరేగింపులు నిర్వహించుట కొరకు సంబంధిత అధికారుల ఉత్తర్వుల మేరకు వారు నిర్దేశించిన తేదీల్లో మాత్రమే జరుపుకోవాలి. నియమావళిని ఉల్లంఘిస్తే, లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే, ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడాలని, ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని విజ్ఞప్తి.

## ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ప్రావిణ్య అడిషనల్ కలెక్టర్, ఎన్నికల సాధారణ పరిశీలకులు




కల్హేర్ /సంగారెడ్డి,17. డిసెంబర్ ప్రజా జ్యోతి మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. కల్హేర్ మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్. పోలింగ్ నిర్వహణ భద్రత పోలీసు వ్యవస్థ పై అధికారులతో చర్చించారు. ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ నిర్వహణ ఉండాలని సమన్వయంతో సహజ సహాయ సహకారాలు అందించుకొని పోలింగ్ శాతం పెరిగేటట్టు చూడాలి నిజాంపేట్ మండల కేంద్రంతో పాటు ర్యాలమడుగు గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, పోలింగ్ బూత్‌లలో చేపట్టిన ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ విధానం, ఓటర్లకు అందుతున్న సౌకర్యాలు, ముఖ్యంగా వికలాంగులు మరియు వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి సూచనలు చేశారు.అనంతరం కల్హేర్ మండలం రాపర్తి గ్రామంలోని కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కౌంటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, తదితరాలను పరిశీలించి తగిన మార్గదర్శకాలు ఇచ్చారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి నిజాంపేట్, బాచిపల్లి, మీర్‌ఖాన్‌పేట్, రాపర్తి, కడ్పల్, సిర్గాపూర్, చాప్ట(కె), ఆకుల లింగపురం గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ సరళి, పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పించిన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ వాసర్, కంగ్టి, కల్హేర్, కడ్పల్ గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాలలో పరిస్థితులు, ఉప సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన వివిధ ఫారాలు, రికార్డుల నిర్వహణను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయని,ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.

## సర్పంచ్ గా గెలిచి హామీల అమలు దిశగా అడుగులు

- సొంత నిధులతో హామీల అమలుకై ప్రత్యేక కార్యచరణ



అందోలు, డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి): ఈ నెల 14న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పై 70 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సునీత మహిపాల్ తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీల అమలు దిశగా అడుగులు వేస్తున్నారు. బుధవారం గ్రామానికి సీసీ కెమెరాల టెక్నీషియన్ ను పిలిచి, కెమెరాలు గ్రామంలో ఎక్కడెక్కడ బిగించాలో చూపించారు. కావలసిన సామాగ్రి, అందుకు అయ్యే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసి కెమెరాలు బిగింపు విషయమై సునీత మహిపాల్ కుమారుడు అందోల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. సునీత మహిపాల్ సర్పంచ్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీల అమలుకై ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమం తో పాటు భద్రత మా బాధ్యతగా భావించి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సీసీ కెమెరాల హామీని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఇందుకోసం సీసీ కెమెరాల టెక్నీషియన్ ను బుధవారం గ్రామానికి పిలిపించి ఎస్టిమేషన్ వేయించామన్నారు. గ్రామంలోని ప్రధాన చౌరస్తాలు కవర్ చేసే విధంగా త్వరలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో 12 సిపి ప్లస్ ఐపి కెమెరాలు బిగిస్తామని, దానిని భవిష్యత్తులో 32 కెమెరాలకు పెంచుకునే సామర్థ్యం గల 32 చానల్ ఎన్వీఆర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం సుమారు 1,50,000 రూపాయల సొంత నిధులు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. సర్పంచ్ గా గెలిచిన వెంటనే సునిత మహిపాల్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు దిశగా అడుగులు వేస్తుండడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఉత్కంఠ భరితంగా సాగిన మూడో విడత స్థానిక ఎన్నికలు

వెల్దుర్తి మండలంలో వివిధ పార్టీల అభ్యర్థుల ఘన విజయం

వెల్దుర్తి సర్పంచ్ గా దండెం ఆదర్శ్, ఉపసర్పంచ్ కమ్మరి శ్రావణ్



వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 17.వెల్దుర్తి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో నిర్వహించిన మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలు శాంతిభద్రతల మధ్య విజయవంతంగా ముగింపు. ఎన్నికల పర్యవేక్షణలో భాగంగామెదక్ అడిషనల్ ఎస్పీ మహేందర్, తూప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్, తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి సమక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత ముగింపు.ఈ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు ఘన విజయం సాధించారు. గ్రామాల వారిగా విజయం సాధించిన సర్పంచ్‌ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.వెల్దుర్తి గ్రామ సర్పంచ్‌గా దండెం ఆదర్శ్ (బీజేపీ) 400 పైగా మెజారిటీతో విజయం సాధించి, వెల్దుర్తి ఉప సర్పంచ్ గా కమ్మరి శ్రావణ్ విజయం సాధించారు. ఉప్పు లింగాపూర్ గ్రామ సర్పంచ్ గా పంచభూపాల్ రెడ్డి టిఆర్ఎస్ గ్రామ ప్రజల విశ్వాసాన్ని పొందారు.శేరీల గ్రామంలో బంజ రవి (కాంగ్రెస్) సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.నెల్లూరు గ్రామ సర్పంచ్‌గా రంగారెడ్డి (టీఆర్ఎస్) గెలుపొందారు.కుకునూర్ బ్రాహ్మణపల్లి గ్రామంలో సాయిలు (టీఆర్ఎస్) సర్పంచ్‌గా విజయం సాధించారు. యశ్వంతరావుపేట్ గ్రామ సర్పంచ్‌గా మల్లేష్ (బీజేపీ) ఎన్నికయ్యారు.ఎలకపల్లి గ్రామ సర్పంచ్‌గా శివలింగం పావని ( స్వతంత్ర అభ్యర్థి) గెలుపొందగా, మహమ్మద్ నగర్ తండా సర్పంచ్‌గా మలావత్ చందర్ ( స్వతంత్ర అభ్యర్థి) విజయం సాధించారు.రామయపల్లి మహేందర్ (టీఆర్ఎస్) సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.బండ పోచంపల్లి గ్రామ సర్పంచ్‌గా నరేందర్ రెడ్డి (కాంగ్రెస్) గెలుపొందారు. హస్తాల్పూర్ గ్రామ సర్పంచ్‌గా నరసింహారెడ్డి (టీఆర్ఎస్) విజయం సాధించగా,ధర్మారం గ్రామ సర్పంచ్‌గా యాదమ్మ (కాంగ్రెస్) ఎన్నికయ్యారు.మానేపల్లి గ్రామంలో అందులపల్లి శ్రీనివాస్ (కాంగ్రెస్) సర్పంచ్‌గా గెలుపొందారు. అందుల పల్లి గ్రామ సర్పంచ్‌గా ఎండి యాదుల్ (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. ఎద్దులపల్లి గ్రామ సర్పంచ్‌గా చందన శ్రీనివాస్ (టీఆర్ఎస్) విజయం సాధించారు. శెట్టిపల్లి సర్పంచ్ గా శేఖర్ స్వసంత్ర అభ్యర్థి గెలుపు,ఈ ఎన్నికల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనగా, నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



అందోలు, డిసెంబర్17, (ప్రజాజ్యోతి): అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామంలో బుధవారం అకాల మరణం చెందిన జాజికర్త గోరమ్మ అంత్యక్రియల కోసం వారి కుటుంబీకులకు గ్రామ పెద్దలందరి సమక్షంలో సునితా మహిపాల్ రూ.6000 ఆర్థిక సాయం అందజేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరెమ్మ కుటుంబీకులను కలిసి తమ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు శేరి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తమ పార్టీ నుండి మన గ్రామ సర్పంచ్ గా గెలిచిన సునిత మహిపాల్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 'అంత్యక్రియలకు ఆర్థిక సహాయం' ను సొంత నిధులతో అందజేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ నైజం అన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ శేరి వెంకట్ రెడ్డి, అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్, క్రిష్ణ, వీరేశం, జాను, బాలయ్య, రమేష్ గౌడ్, ప్రభు, నర్సింలు పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు

- గులాబీ కండువాలతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్, డిసెంబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్ ) బుధవారం మొగుడంపల్లి మండలం ఇప్పెపల్లి గ్రామానికి చెందిన బీజేపీ పార్టీకి చెందిన నాయకులు, మాజి ఎంపీటీసీ తుకారాం, రామ్ శెట్టి, గ్రామ అధ్యక్షులు ప్రభు,మాల్ శెట్టి, ఆనంద్ కుమార్, సునీల్ శెట్టి, బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది.వారికి గులాబీ కండువాలతో బిఆర్ఎస్ పార్టీ ఆహ్వానించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, గ్రామ మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్లను సన్మానించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్, డిసెంబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించిన మొగుడంపల్లి మండల్ ఇప్పెపల్లి జహీరాబాద్ మండల్ రాయిపల్లి గ్రామానికి చెందిన పలు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ లు ఎమ్మెల్యే మాణిక్ రావుని, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్ లను శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, యువ నాయకులు మిథున్ రాజ్, మాజి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు గ్రామ పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి, డిసెంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-జిల్లాలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా



పూర్తవ్వడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా అంకితభావంతో పనిచేసిన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బంది, పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారుల సహకారం అభినందనీయమని తెలిపారు.అలాగే ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించిన అభ్యర్థులు, మీడియా ప్రతినిధులకు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.uప్రజాస్వామ్య పండుగగా నిలిచిన గ్రామ పంచాయతీ ఎన్నికలనువిజయవంతంగా పూర్తిచేయడంలో అందరి సహకారం కీలకమైందని కలెక్టర్ పేర్కొన్నారు.

### ప్రశాంతంగా ముగిసిన తుది విడత ఎన్నికల పోలింగ్ పర్వం

- 87.43 % పోలింగ్ నమోదు..
- కౌంటింగ్ ప్రక్రియా పూర్తయ్యేవరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..
విజయోత్సవ ర్యాలీలకు అనుమతిలేదు..
జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్..

సంగారెడ్డి, డిసెంబర్ 17 ప్రజా జ్యోతి ప్రతినిధి :-మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, పోలింగ్ 87.43 % గా నమోదు అయినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ఆయా గ్రామాలలో కౌంటింగ్ ప్రక్రియా సరళంగా కొనసాగుతుందని, కౌంటింగ్ ప్రక్రియా పూర్తయ్యే వరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విజయోత్సవ ర్యాలీలకు, డీజే లకు అనుమతి లేదని, ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# 2005 మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ముద్దు, 2025 కొత్త బిల్లు వద్దు



**యాలాల్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** ఈ రోజు యాలాల్ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు వ్యతిరేకం తీసుకొస్తున్న చట్టంను ఉపసంహరించుకోవాలనీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మోడీ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి, 2025 పేరుతో 197 బిల్లును తెచ్చారని ఈ బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేని మొండంగా తయారు అవుతుంది ఆవేదన వెలిలబుచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్ 2047 లో భాగం చేస్తూ గ్యారంటీ రోజగార్ మరియు అజీవిక మిషన్ (గ్రామీణ) %జలీ – స్త్ర ష్ట్రజుఖ స్త్ర% 2025 బిల్లు తెచ్చారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎందుకు రద్దు చెయ్యబోతున్నారని..? ఈ చట్టం ఉపయోగం లేదు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. కొత్త చట్టం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం మెరుగు పరిచే చర్య లు ఏమిటి అని వారు అన్నారు. ఈ కొత్త బిల్లు ఉన్న ఉపాధిని లేకుండా చేస్తున్నదని, పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్టు చెప్పి 60 రోజులు పని నిషేధం విధించారని, వ్యవసాయ సీజన్ లో రైతులకు కూలీల కొరత లేకుండా అని రైతుల ముసుగు తగిలించారని విమర్శిం చారు. ఇప్పటి వరకు 90% ఉపాధి హామీ పనుల నిధులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 10% వాటా దళం ఉండేదని ఇప్పుడు 40% వాటా రాష్ట్రాలు ఇవ్వాలని చెప్పటం కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం ఎత్తివేయాలనె కుట్రలో భాగంగానే రాష్ట్రా లపై భారం వెయ్యటం మని అన్నారు. పనులను 4 రకాలుగా విభజించి కోట్ల రూపాయల పను లను చేర్చారని అంటే యంత్రాలు, కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చటమే కదా అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రలాల్లో ఎక్కువ వేతనాలు ఉంటే అవే కనీస వేతనాలుగా ఉండాలని ఇప్పుడు ఉన్న దానిని కొత్త బిల్లులో రద్దు చేశారని, ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలని ఉన్న నిబంధన ఇప్పుడు తొలిగించారని అన్నారు. ఆధార్ నిబంధన కచ్చితంగా అమలు చేయడం లేదని సుప్రీం కోర్టుకు స్పష్టం చేసి ఇప్పటికే ఉపాధికి ఆధార్ లింక్, కొలతలతో వేతనాలు ఇస్తూ రెండు పూటల హాజరు, %దిగిబీ% చట్ట విరుద్ధంగా పెట్టారని ఆందోళనకు చేస్తుంటే ఇప్పుడు బయమెట్రిక్, %బిరి%, జీపీఎస్ ను చట్ట బద్దం చెయ్యటం కంటే పేదలను ఉపాధి హామీ నుండి తొలగించడం తప్ప మరొకటి కాదని విమర్శించారు. ఇలాంటి అనేక అంశాలు ఉపాధి హామీ చట్టానికి వ్యతిరేకంగా అనేకం ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మౌలిక స్ఫూర్తికి పూర్తిగా నిర్వీర్యం, రద్దు ఇప్పుడున్న ఉపాధి చట్టం ఉందని అన్నారు. జీవితవవసరాలు అజీవికగా మార్చటం అంటే ఉపాధి హామీ లక్ష్యంపై దాడి చేయడం తప్ప మరేమీ కాదన్నారు. గ్రామాల్లో పడిపోతున్న ఉపాధి పని దినాల వలన పేదలు బ్రతక లేరని ప్రభుత్య భాధ్యతగా భావించి 100 రోజు ఉపాధి చట్టంగా వచ్చిందని. ఇప్పుడు మిషన్‌గా మార్చటం వల్ల ఉపాధి అవకాశాలు మరింత కుదించటం కోసం ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకొచ్చింది అని అన్నారు. ఈ కొత్త బిల్లు ఉపాధిని హరించేదిగా కొద్ది మేరకు ఉన్న ఉపాధి అవకాశాలు కూడా లేకుండా పోతవని అందుకే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టటమే ఉండాలని, 2025 బిల్లు వద్దే వద్దని ఈ బిల్లుకు వ్యతిరేకంగా దేశవేపితంగా ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేదలు ఐక్యంగా ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు.

# స్టేట్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్‌తో నూతన పవర్ బోర్‌వెల్ ప్రారంభం

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్







**బోయిన్‌పల్లి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డు నంబర్–3 మడ్‌ఫోర్డ్ ప్రభుత్వ పాఠశాల ప్రాంతంలోని నల్ల పోచమ్మ తల్లి దేవాలయం సమీప బస్తీ వాసులు ఎన్నో ఏళ్లుగా తీవ్ర మంచినీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను బస్తీ వాసులు ఇటీవల కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆయన స్టేట్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నుంచి నిధులు కేటాయించి నూతన పవర్ బోర్‌వెల్‌ను ఏర్పాటు చేయించారు. బుధవారం బస్తీ వాసుల ఆనందోత్సాహాల మధ్య ఎమ్మెల్యే శ్రీగణేష్ నూతన పవర్ బోర్‌వెల్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో బస్తీ వాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన బాధ్యతని, కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, ఉత్తరయ్య, జమీల్, వినోద్, స్వప్న, శ్రీనివాస్ గౌడ్, మురళీ, షణ్ముఖం, విద్దు, మధు, లయన్ వెంకట్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలనేదే బీజేపీ ప్రభుత్వ ఉద్దేశం

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈగా)ను రద్దు చేయాలనే దురుద్దేశంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తీవ్రంగా విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి, వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ అండ్ అజీవి కామిషన్ – గ్రామీణ్ (వీబీజీ–రామ్%%జీ) పేరుతో కొత్త బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడాన్ని, అలాగే ఈ పథకంలో నుంచి జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్ ఆధ్వర్యంలో బుధవారం సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులోని గాంధీజీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతిపిత మహాత్మా గాంధీ పట్ల చూపుతున్న వివక్ష, ద్వేషాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు కనీస ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. గతంలో ఈ పథకం రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉండేదని, ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించి ఈ పథకాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చే దురుద్దేశంతో మార్పులు చేస్తోందని ఆరోపించారు. అంతేకాకుండా, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మా గాంధీ పేరు కూడా తొలగించాలని చూస్తుండటం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, పీసీసీ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా స్థాయిలో నిర్వహించిన ధర్నాలు రేపు గ్రామస్థాయి వరకు విస్తరిస్తాయని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి, పాత పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, సికింద్రాబాద్, సనత్‌నగర్ ఇన్‌చార్జ్‌లు ఆదం సంతోష్ కుమార్, కోట నీలిమ, కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెస్లీ టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్‌లో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

– కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

– కాలనీ సమస్యలను అధికారులకు వివరించి సూచనలు ఇస్తున్న కార్పొరేటర్





**బోయిన్ పల్లి, డిసెంబర్17. (ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ పరిధిలోని వెస్లీ టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్‌లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో, హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కాలనీ వాసులతో కలిసి కాలనీలో పాదయాత్ర నిర్వహించి, స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం, స్ట్రీట్ లైట్లు, చెట్ల కొమ్మల తొలగింపు (ట్రీ కటింగ్), సానిటేషన్, డ్రైనేజ్ క్లీనింగ్ వంటి సమస్యలను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై స్పందించిన కార్పొరేటర్, సంబంధిత శాఖల అధికారు లకు త్వరితగతిన పనులు పూర్తి చేయా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, జవాన్ రాజు, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ కృష్ణ, ఓం ప్రకాష్, కాలనీ వాసులు జి.వెంకటేశ్వర్లు, ఎ.ఎల్లయ్య, ఎం.రమేష్, జగదీష్, ఎల్లన్న, పాపారావు, రామారావు, ఎం.సత్యనారాయణ, నరేష్, నరేందర్, ఎస్. సత్యనారాయణ, సాయి రెడ్డి, విక్రమ్, రాధాకృష్ణ, ఈశ్వర్, రాధా, శోభారాణి, నిర్మల, సంగమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# న్యూ బోయినపల్లి హనుమాన్ జీ సొసైటీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఇరుముడి పూజలో పాల్గొన్న జంపన ప్రతాప్

– శబరిమల దర్శనానికి బయలుదేరిన ఇరుముడి ధరించిన అయ్యప్ప స్వాములు





**బోయినపల్లి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** న్యూ బోయినపల్లి హనుమాన్ జీ సొసైటీ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఇరుముడి ధరించిన స్థానిక అయ్యప్ప స్వాములు బుధవారం శబరిమలలోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆలయంలో ఘనంగా ఇరుముడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై, ఇరుముడి పూజలో పాల్గొని అయ్యప్ప స్వాములకు పాదాభివందనం చేసి ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మండల రోజులు కఠిన దీక్షతో నియమ నిష్ఠలతో ఇరుముడి ధరించి శబరిమలలోని అయ్యప్ప స్వామి దర్శనం చేసుకోవడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, శాంతి సౌఖ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, అజిత్, శ్రీకాంత్, కొమరయ్య, పవన్, శంకర్ స్వాములు, శివరాజ్, సాగర్, శ్రీనివాస్, సురేష్, రవి తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# సంకేపల్లి నూతన ప్రజాప్రతినిధులను అభినందించిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య





**శంకర్ పల్లి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సంకేపల్లి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ సర్పంచ్ గా దేశ్పాండే శ్రీనివాస్, ఉప సర్పంచ్ గా ఉప్పరి రవీందర్ సగర, వార్డ్ మెంబర్లు గా తాళ్లపల్లి రుక్కమ్మ, కవ్వగూడెం మల్లేశం యాదవ్, ఉప్పరి లావణ్య శ్రీనివాస్ సగర, తోకల గోవర్ధన్ యాదవ్, తోకల సవిత పరమేశ్వర్ యాదవ్ లు భారీ మెజారిటీతో విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ ప్రజాప్రతినిధులు బుధవారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే 5 సంవత్సరాలలో గ్రామాన్ని అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టడం కోసం కృషి చేస్తానని, గ్రామాభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజాప్రతినిధులను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం సమన్వయంతో పని చేయాలి

- కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్మకన్నా సర్పంచు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు
- శుభాకాంక్షలు చెప్పిన తాండూరు ఎమ్మెల్యే బీఎంర్





**తాండూరు డిసెంబర్ 17 ప్రజాజ్యోతి :** ఈనెల 11న జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గ్రామ సర్పంచుగా విజయం సాధించిన ఎల్మ కన్న సర్పంచ్ బ్యాగరీ నరేష్, ఉప సర్పంచ్ బాలప్ప లను తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, అభినం దించి శుభాకాంక్షలు చెప్పారు. బుధవారం రోజు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బ్యాగరి నరేష్ తో పాటు ఉపసర్పంచ్ బోయిని బాలప్ప, వార్డు సభ్యులు నర్సిములు, బాలప్ప, శామప్ప, మంగమ్మ, రేణుక పలు వురు గ్రామ పెద్దలు, కార్యకర్తలు హైదరాబాదులోని ఎమ్మెల్యేని వాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నరేష్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం అందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అవసరమైన నిధులను తాను ఇవ్వడంతో పాటు తన సహాయ సహకారం ఎప్పటికీ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ యువకులు స్థానిక నాయకులు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డిఒ వాసుచంద్ర





**పరిగి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పరిగి మండలంలోని పలు గ్రామాల పోలింగ్ కేంద్రాలను ఆర్డిఒ వాసుచంద్ర మంగళవారం ఉదయం విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రూప్ ఖాన్‌పేట, యాబాజిగూడ, తొండపల్లి, చిట్యాల్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వరి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆర్డిఒ వాసు చంద్ర తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ పోలింగ్

– ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు 78.79 శాతం ఓటింగ్ నమోదు

**పరిగి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** పరిగి నియోజకవర్గంలోని పంచాయతీలకు రెండవ సాధారణ ఎన్నికల మూడో దశలో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన పోలింగ్‌లో నియోజకవర్గంలోని మండలాల్లో మొత్తం 78.79 శాతం ఓటింగ్ నమోదైంది. పరిగి నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీల్లో మొత్తం 1,67,114 ఓట్లకు గాను మధ్యాహ్నం 1 గంటల వరకు 1,31,667 ఓట్లు పోలయ్యాయి. ఇందులో పురుష ఓటర్లు 83,208 మంది, మహిళా ఓటర్లు 83,899 మంది, ఇతరులు 7 మంది ఉన్నారు. మండలాల వారీగా పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి. చౌడాపూర్ మండలంలో మొత్తం 19,760 ఓట్లకు గాను 15,520 ఓట్లు పోలై 78.54 శాతం పోలింగ్ నమోదైంది. దోమ మండలంలో 39,250 ఓట్లకు గాను 29,560 ఓట్లు పోలై 75.31 శాతం నమోదైంది. కుల్కచెర్ల మండలంలో 35,247 ఓట్లకు 28,118 ఓట్లు పోలై 79.77 శాతం పోలింగ్ జరిగింది. పరిగి మండలంలో ఓటర్ల ఉత్సాహం అధికంగా కనిపించింది. మొత్తం 30,034 ఓట్లకు గాను 26,044 ఓట్లు పోలై 86.72 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. పూడూర్ మండలంలో 42,823 ఓట్లకు 32,425 ఓట్లు పోలై 75.72 శాతం పోలింగ్ జరిగింది. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత కట్టుదిట్టంగా కొనసాగింది. ఓటర్లు క్యూలలో నిలబడి ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

– తాండూరు ఎమ్మెల్యే బీఎంర్





**తాండూరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మల్కాపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సిరిగిరిపేట్ పండరి, వార్డ్ సభ్యులకు సూచించారు. బుధవారం రోజు హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియాజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేసి నూతన ఒరవడితో పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారం చేసేవిదంగా ప్రణాళికలు చేయాలన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తన సహాయ సహాకారం అన్ని వేళల ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు తదితరులు ఉన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం 2.6 లక్షలు



**బాలాపూర్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** జిల్లెలగూడ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ద్వారా ఆదాయం 2లక్షల 63 వేల 630రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈఓ వై. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దేవదాయ డివిజన్ ఇన్స్ స్పెక్టర్ ప్రణీత్ కుమార్ పర్యవేక్షణలో బుధవారం హుండీలు తెరిచి భక్తులు సమర్పించిన నగదును మండపంలో లెక్కించారు. 4 నెలల 10 రోజులకు వరకు భక్తులు హుండీ ద్వారా సమర్పించిన కానుకల నగదు నోట్ల రూపంలో 2,29 ,610,బిళ్ళల రూపంలో 34,020 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మరియు చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైంచర్ ,మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ గౌడ్, అర్చకులు డింగరి. రామాచార్యులు, గొల్లూరి. రాఘవాచార్యులు, మాజీ ధర్మకర్తలు పోరెడ్డి జంగారెడ్డి, చింతపట్ల జ్ఞానేశ్వరా చారి, బొమ్మెర బోయిన యాదగిరి ముదిరాజ్, సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య మురికి నీరు పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది


జగిత్యాల టౌన్,డిసెంబర్ 17,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డు 1వ వార్డు సీతారాం నగర్ లో జనావాసాల మధ్య మురుగునీరు ప్రవేశించడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ, పిల్లలు రోగాల పాలవుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.మురికి కాలువలు నిర్మించకపోవడంతో మురుగునీరు అంతా రోడ్లమీద పారుతూ నీరు ఎక్కువైన కొద్దీ



ఇళ్లలోకి కూడా వస్తుందని ఈ సందర్భంగా కాలనీవాసులు మున్సిపల్ సిబ్బందికి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులను కలిసి వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోవట్లేదని కాలనీవాసులు తెలిపారు.నగర అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని పాలకులు చెప్పుకుంటున్నా, వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా కనిపిస్తోంది. అనేక పట్టణాలు, కాలనీల్లో జనావాసాల మధ్య మురికి నీరు నిలిచిపోయి ప్రజల జీవితాలను నరకప్రాయంగా మారుస్తోంది. ఈ సమస్యపై మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్న ఆరోపణలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,సిబ్బంది స్పందించి మురుగు కాలువలు నిర్మించి మురుగు నీరు ఇళ్లలోకి, రోడ్లమీద పారకుండా తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## కండ్లపల్లి సర్పంచ్‌గా తొగిటి సత్తవ్వ విజయం - స్వర్ణకార సంఘం హర్షం

బీర్ పూర్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):
జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కండ్లపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో స్వర్ణకార ముద్దుబిడ్డ తొగిటి సత్తవ్వ ఘన విజయం సాధించడం పట్ల స్వర్ణకార సామాజిక వర్గంలో సంతోషం వెల్లువెత్తుతోంది. ఆమె విజయాన్ని పురస్కరించుకుని బీర్‌పూర్ మండల స్వర్ణకార సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ సామాజిక



వర్గానికి చెందిన మహిళా నాయకురాలు గ్రామ ప్రథమ పౌరురాలిగా ఎన్నిక కావడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. సత్తవ్వ నాయకత్వంలో కండ్లపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోగిటి సురేందర్, విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు తొగిటి శ్రీను, ఉపాధ్యక్షుడు ఎలేశ్వరం సత్తన్న, శ్రీ రాముల మురళి, శ్రీ రాముల లక్ష్మి నారయణ, ఏలేశ్వరం రవి, గుగ్గిళ్ళ సత్యనారాయణ, బెజ్జారపు గంగ చారి, ఏలేశ్వరం చారి, తోగేటి నాగభూషణం, వడ్లూరి రవి, సభ్యులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్యను సన్మానించిన గౌడ సంఘం సభ్యులు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 17,ప్రజాజ్యోతి
జగిత్యాల డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్యను బుధవారం రోజున గౌడ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభ అభినందనలు తెలిపారు.జగిత్యాల జిల్లా రాజకీయాల్లో ఆయన చేస్తున్న సేవలను



గుర్తించి జగిత్యాల గౌడ సంఘం ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య మాట్లాడుతూ గౌడ సంఘం వారు తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లవేళలా మీకు నా సహాయ సహకారాలను అందిస్తాను అలాగే అన్ని వర్గాల అభివృద్ధే తన లక్ష్యమని, సమాజానికి మేలు చేసే కార్యక్రమాల్లో ఎల్లప్పుడు ముందుంటానని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిర్ కౌన్సిలర్ నాగుల కిషన్, గొల్లపల్లి శ్రీకాంత్, నాగుల శ్యామ్ సుందర్, సల్లూరి రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో వీధిదీపాల ఏర్పాటు

కథలాపూర్, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):
కథలాపూర్ 3వార్డులో వార్డు సభ్యుడు సయ్యద్ ఖజాబీ హుస్సేన్ వీధి



దీపాలను ఏర్పాటు చేయించారు. వార్డులోని వీధుల్లో దాదాపు 35 ఎస్ఈడీ దీపాలను సొంత ఖర్చులతో వేయించారు. వీటి ఏర్పాటుతో రాత్రి వేళల్లో ఇబ్బందులు తొలగడంతో స్థానికులు, వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ కల్లెడ రాజశేఖర్, అశోక్ తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

-ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీ పేరు మార్చే ఆలోచన ఉపసంహరించుకోవాలి.

-మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 17,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ అవినీతిని నిలువరించేందుకు, పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం.నిరుపేద వర్గాల ప్రజలు ఆకలితో అలమటించకూడదని ఆహార భద్రత చట్టం.విద్య ప్రాధాన్యతను గుర్తించి విద్యా హక్కు చట్టాన్ని, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలని ఉపాధి హామీ చట్టాన్ని యూపీ ఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. సోనియా గాంధీ ఆలోచన,
మన్మోహన సింగ్ దార్శనికత తో జాతిపిత మహాత్మ గాంధీ పేరిట జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గా నామకరణం చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు పని కల్పించేందుకు ఉపాధి హామీ చట్టం రూపొందించారు. స్వాతంత్ర్యం కోసం అహింసాయుతంగా పోరాటం చేసిన మహాత్మ గాంధీ స్మరించుకోవడం అందరి బాధ్యత. రెండు దశాబ్దాల కాలంలో ఉపాధి కల్పించడంతోపాటు, ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పని ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టారు.హరిత హారం గుంతలు తీయడం, వైకుంఠ ధామాలు,రైతు వేదికలు,డంపింగ్ యార్డులు,పాఠశాలల్లో టాయిలెట్స్ అంగన్వాడీ భవనల నిర్మాణాలు, గ్రామ పంచాయతీ భవన్ నిర్మాణాలు అన్ని ఉపాధి హామీ పథకం నిధులే ఆధారం.ఉపాధి



హామీ పథకం దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోయింది.గతంలో 100 రోజులు పని దినాలు కల్పించారు. ప్రస్తుతం 125 దినాలు గా పెంచటం పై హర్షం ప్రకటిస్తున్నాం.గతంలో వ్యవసాయ రంగానికి కూడా ఉపాధి హామీ అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశాను.ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేయడంతో కులీలకు పని లభించడంతో పాటు, రైతులకు మేలు జరుగుతుంది. వ్యవసాయానికి అనుసంధానం చేసి ఉపాధి హామీ పథకానికి మార్పులు చేసి, అమలు చేయాలి.దేశ స్వాతంత్ర్యం కోసం మార్గదర్శనం చేసిన మహోన్నతుడు మహాత్మ గాంధీ. ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీ పేరు మార్చాలనే ప్రతిపాదన సరికాదు అని అన్నారు.

# పెన్షనర్లకు సత్వరసేవలు అందిస్తాం

-జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి ఎస్ .మధు కుమార్.

జగిత్యాల టౌన్,డిసెంబర్ 17, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం వేడుకలు రాష్ట్ర కార్యదర్శి



హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్లను డైరీ క్యాలెండర్ మెమోంటో పిలుపు పత్రికలు అందించి ఘనంగా జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మధు కుమార్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎ.టి.వో మధుకుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధుల ను అభినందించారు. టి.పి.సి.ఏ.రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తామన్నారు.2024 ఏప్రిల్ 1 నుంచి 2025 నవంబర్ 30 వరకు రిటైర్మెంట్ అయిన వారికి పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని,పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలని,మెరుగైన ఫీట్మెంట్ తో పీఆర్సి మంజూరు చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావ్, యండి.యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బొబ్బటి కరుణ,కట్ట గంగాధర్,ఎమ్.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం మల్యల అధ్యక్షుడు వీరారెడ్డి,వివిధ మండలల కార్యవర్గాల ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.v

## నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావుకు రిటైర్డ్ ఐజి

రామగిరి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి) :
రామగిరి మండలం రత్నాపూర్ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పల్లె ప్రతిమ పీవీ రావును రిటైర్డ్ ఐజి సుంకరి బాలకిషన్–శ్యామల ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న ఆయన, స్వగ్రామమైన రత్నాపూర్‌కు వచ్చిన సందర్భంగా సర్పంచ్‌కు శాలువా, పూలమాలతో సత్కారం చేశారు. గ్రామాభివృద్ధికి పూర్తిస్థాయిలో తన సహకారం అందిస్తానని తెలిపారు.



# మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మూడవ విడత పోలింగ్ 85.66 శాతం నమోదు

పెద్దపల్లి జిల్లాప్రతినిధి, ,(ప్రజా జ్యోతి) డిసెంబర్ 17:
జిల్లాలో నిర్వహించిన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.






బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మూడవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓదెల మండలం కొలనూరు జెడ్పీహెచ్ఎస్, పెద్దపల్లి మండలం పెద్ద కల్వల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మూడవ విడత 85 గ్రామ పంచాయతీలకు, 636 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 85.66 % మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 22.50%, 11 గంటలకు 57.21%, 1 గంట వరకు 82.34% పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, వారితో కలిపి మొత్తం పెద్దపల్లి జిల్లాలో మూడవ విడత 85.66% పోలింగ్ నమోదైందని అన్నారు. మూడవ విడత పోలింగ్ నిర్వహించిన పెద్దపల్లి మండలంలో 86.39%, సుల్తానాబాద్ మండలంలో 86.51 శాతం, ఎలిగేడు మండలంలో 83.73%, ఓదెల మండలంలో 84.70% పోలింగ్ నమోదైందని, మొత్తం లక్షా 42 వేల 548 మంది ఓటర్లకు గాను లక్షా 22 వేల 111 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ సందర్భంగా ఓదెల మండలం కొలనూరు జడ్పీహెచ్ఎస్, పెద్దపల్లి మండలం పెద్ద కల్వల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఏసీపీ గజ్జి కృష్ణ, ఆర్వో లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పి.సి.పి.ఎన్.డి.టి. చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నాం

– జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా. వి. వాణిశ్రీ

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 17;
జిల్లాలో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం–1994 (పి.సి.పి.ఎన్.డి.టి.)ను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వి. వాణిశ్రీ తెలిపారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పి.ఎన్.డి.టి. అడ్వైజరీ కమిటీ సమావేశం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయని, వాటిలో ప్రతి నెల 8 నుంచి 10 కేంద్రాలను తనిఖీ చేస్తూ అన్ని కేంద్రాలు క్రమం తప్పకుండా తనిఖీ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెలలో కూడా తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు.గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం లేదా చేయమని అడగడం చట్టరీత్యా నేరమని ఆమె హెచ్చరించారు. పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం ప్రకారం నేరానికి పాల్పడిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000/- జరిమానా విధించబడుతుందని స్పష్టం చేశారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో గర్భిణులకు చేసే ప్రతి స్కానింగ్ వివరాలను తప్పనిసరిగా ఫారం–ఎఫ్ ద్వారా నమోదు చేయాలని కమిటీ సభ్యులు సూచించారు.
ఈ సమావేశంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. బి. శ్రీరాములు, పిల్లల వైద్య నిపుణులు డా. రవి, గైనకాలజిస్ట్ డా. శ్రీ నయన, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. రాకేష్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు శ్రీ కె. రాజగోపాల్, జిల్లా మాస్





మీడియా ఉపాధికారి ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న పేద కుటుంబానికి 'మిత్ర సొసైటి'

మేడిపల్లి డిసెంబర్ 17: (ప్రజా జ్యోతి)
కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో తాము ఎప్పుడూ ముందుంటామని మన్నెగూడెం గ్రామానికి చెందిన మిత్ర సొసైటీ (పద్మశాలి యూత్) మరోసారి నిరూపించుకుంది. అనారోగ్యంతో బాధపడుతున్న ఒక పేద కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు.
భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన పిస్క లక్ష్మి , ఆమె భర్త ప్రసాద్ ది అత్యంత పేద కుటుంబం. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్న ఈ కుటుంబంలో, గత కొన్ని నెలల క్రితం లక్ష్మి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స కోసం భారీగా ఖర్చు అవుతుండటంతో ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో కూరుకుపోయింది.
ఈ విషయం తెలుసుకున్న మిత్ర సొసైటీ సభ్యులు తక్షణమే స్పందించారు.



మంగళవారం (డిసెంబర్ 16న) బాధితురాలి నివాసానికి వెళ్లి, ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ₹10,000 (పది వేల రూపాయలు) నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.
ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ.. పేదరికం వల్ల ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో తమ వంతుగా ఈ చిన్న సాయం చేశామని తెలిపారు. బాధితురాలు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు హన్మాండ్ల నారాయణ, కటకం శ్రీనివాస్, దాసరి పరంధామ్, గౌరీ భూమయ్య, ఆడెపు రాము, కటకం భూమయ్య, గోనె మురళీధర్, కైరంకొండ రాజగంగాధర్, కైరంకొండ మధు, వడ్లకొండ గంగాధర్, కటకం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి శనక్కుంట భూమి సర్వే చేసి హద్దులు నిర్ణయించాలి

చొప్పదండి, డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణం లోని సర్వే నంబర్ 1323 లోగల 42 ఎకరాల 3 గుంటలు భూమి శనక్కుంట ఆక్రమణ కు గురి కాకుండా కాపాడుకోవాల్సిన భాధ్యత పట్టణ ప్రజలందరి పై ఉందని యువ నాయకుడు మావురపు మహేష్ అన్నారు.ప్రకృతి సిద్ధంగా, ప్రకృతి సంపద గా ఏళ్లుగా శనక్కుంట ఉందని ఇప్పుడు కొన్నేళ్ల కింద ఉన్న హద్దులకు అనుగుణంగా భూమి లేదని,ఈ భూమి పై సర్వే జరిపి హద్దులు నిర్ణయించి ఆక్రమణ కు గురి కాకుండా కాపాడాలని,అలాగే ఏదైనా ఆక్రమణ జరిగిందని అనుమానం అన్న చోట విచారణ జరిపి అట్టి భూమిని స్వాధీనం చేసుకోవాలని అన్నారు.ఈ అంశం పై త్వరలోనే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

విద్యార్థులకు వాలీబాల్ కిట్టు అందజేత
సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్

కొనరావుపేట: డిసెంబర్.17(ప్రజా జ్యోతి)
విద్యార్థులు విద్యలో మాత్రమే కాకుండా క్రీడల్లోనూ ప్రతిభ చూపాలని పల్లిమక్త సర్పంచ్ జిన్నా అనుష అనిల్ కుమార్ సూచించారు. కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో ని యువకులకు వాలీబాల్ కిట్టును అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువు మేధస్సును



పెంపొందిస్తే, క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణను అలవర్చుతాయని తెలిపారు.
పాఠశాల స్థాయిలోనే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, పోటీ తత్వం పెరుగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ ద్యావ శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ఓటు హక్కుకు వినియోగించుకునే మాజీ సింగిల్ విండో చైర్మన్

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలో ని రాచర్ల తిమ్మాపూర్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటాపోటీగా జరుగుతున్న సమయంలో హైదరాబాద్ కరీంనగర్ వంటి పట్టణ ప్రాంతాలలో నివాస ఉంటున్న వారు సైతం గ్రామీణ ప్రాంత స్థానిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు హైదరాబాదు నుంచి మాజీ సింగిల్ విండో చైర్మన్ బొంత గోపాలరావు తీవ్ర చలిగా ఉన్న 85 ఏళ్ల వృద్ధుడు ఓటు హక్కును వినియోగించుకున్నాడు. ఇది నా చివరి సర్పంచ్ ఓటమి సంతోషంగా అక్కడి ప్రజలకు తెలియజేస్తూ ఓటు హక్కులు వినియోగించుకోవడం విశేషం. పలువురు అభ్యర్థులు ప్రేమ పూర్వకంగా ఓటు అడిగారు.



## మల్యాల మోడల్ స్కూల్ లో. సామాజిక. భావోద్వేక. శ్రేయస్ పై అవగాహన సదస్సు.

కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో గల మోడల్ స్కూల్లో గల విద్యార్థినులకు సామాజిక భావోద్వేక శ్రేయస్సు పై సైకాలజిస్ట్ లావణ్య భారద్వాజ్ బుధవారం రోజున నిర్వహించారు విద్యార్థుల భవిష్య త్తు లక్ష్యాల సాధన తో పాటు వారి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. అనుముల పోచయ్య ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా సర్పంచ్ ఎన్నికలు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లను పరిశీలించిన ఏసిపి వసుంధర ఐపీఎస్





సత్తుపల్లి డిసెంబర్17(ప్రజా జ్యోతి) గ్రామపంచాయతీ మూడవ విడత ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో బుధవారం సత్తుపల్లి మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఐపీఎస్ సందర్శించారు. తుంబూరు గ్రామంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికల సందర్భంగా అనంతరం జరిగేఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అన్నారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు.సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎన్నికలు జరగటం పోలీస్ సిబ్బంది పకడ్బందీగా డ్యూటీలు చేయడం నిదర్శనం అన్నారు.

## ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించిన జిల్లా వైద్య రెడ్డి శాఖ అధికారి రామారావు





ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి,ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన డెంటల్ విభాగం, ఎన్.ఆర్.సి పోషకాహార పునరుద్ధరణ కేంద్రం,ఎం.సి.హెచ్ తల్లి–శిశు ఆరోగ్య వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్.ఆర్.సి అనేది తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రం అని దీనిలో వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక పోషకాహార భోజనం, అవసరమైన ఔషధాలు,పిల్లల బరువు,ఎత్తు,తల్లిదండ్రులకు సరైన పోషకాహారం గురించి అవగాహన, చికిత్స అనంతరం పిల్లల ఆరోగ్యంపై పర్యవేక్షణ మరియు అవసరమైన రిఫరల్ సేవలు అందిస్తున్నామని, అనంతరం డీ.ఈ.ఐ.సి కేంద్రం ని సందర్శించారు., ఇది జననం నుంచి పద్దెనిమిది సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలు,వ్యాధులు, పోషక లోపాలు మరియు అభివృద్ధి లోపాలను తొలిదశలో గుర్తించి చికిత్స అందించే కేంద్రం, డీ.ఈ.ఐ.సి లో గుర్తించే ప్రధాన సమస్యలు నాలుగు విభాగాలు పుట్టుకతో వచ్చే లోపాలు, చిన్ననాటి వ్యాధులు, పోషక లోపాలు,డీ.ఈ.ఐ.సి లో అందించే సేవలు పిల్లల ఆరోగ్య పరీక్షలు తొలిదశలో గుర్తింపు,వినికిడి,చూపు, దంత ఆరోగ్యం, శారీరక చికిత్స, మాటల చికిత్స వంటి సేవలు, అవసరమైన వైద్య చికిత్సలు మరియు ఉన్నత కేంద్రాలకు పంపించే సేవలు తల్లిదండ్రులకు మార్గదర్శనం మరియు అవగాహన, పాఠశాల ఆరోగ్య కార్యక్రమం ద్వారా గుర్తించిన పిల్లలకు సేవలుఅభివృద్ధి లోపాలు, వైకల్యాలు,గుర్తింపు, చికిత్స లబిస్తాయని టెలిపారు. తదుపరి మెడికల్ సూపరింటెండెంట్ ఎం.నరేందర్ తో సమావేశమై, ఆసుపత్రిలో అమలవుతున్న తల్లి–శిశు ఆరోగ్య సేవలు, పోషకాహార సహాయం,వైద్యులు, సిబ్బంది లభ్యత, అలాగే రిఫరల్ సేవలు వంటి ముఖ్య అంశాలపై చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఉచితంగా,ప్రభావవంతమైన వైద్య సేవలు అందేలా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని,అవసరమైన మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలని సూచనలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన ప్రజా ప్రతినిధులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన



పాలేరు ఆర్.సి డిసెంబర్17 ప్రజా జ్యోతి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిన ప్రజా ప్రతినిధులను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన. అందించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు శాలువ కప్పి, స్వీట్లు తినిపించి మంత్రి అభినందనలు తెలిపారు. అలాగే ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను కూడా అభినందిస్తూ గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పారదర్శకంగా, బాధ్యతతో వ్యవహరించాలని కోరారు.ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థులను కూడా కలిసి ఆయన మాట్లాడారు. అధైర్యపడొద్దని, పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేస్తూనే ఉండాలని హితవు పలికారు. అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ నూతన సర్పంచులు పాలక మండలి సభ్యులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి మొక్కు చెల్లించిన వార్డు మెంబర్ అభ్యర్థి కట్టా శైలజ

- పాల్గొన్న మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ

బోనకల్ డిసెంబర్ 17(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని రావినూతల గ్రామ 12వ వార్డు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని కట్టా శైలజ రైల్వే స్టేషన్ వద్ద గల ఆంజనేయ స్వామి దేవాలయంలో తన మొక్కు చెల్లించుకున్నారు. తాను పోటీలో గెలిస్తే ఆంజనేయ స్వామికి 51 కొబ్బరి కాయలు కొడతా అని మొక్కుకోగా, మంగళవారం వార్డు ప్రజల సమక్షంలో స్వామివారికి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రావట్ల సత్యనారాయణ, మైనేని రవికుమార్ గంగూరి రాఘవరావు, వట్టికుండ నవీన్, తాటి వీరభద్రం, ఆలేటి చంద్రయ్య బలగాని కొండ, తూటుపల్లి శ్రీనివాసరావు, వెంకట్రావు, చింతల లక్ష్మణ్ రావు,మల్లెబోయిన శేఖర్, అనిల్, గంగూరి వాణి,భాస్కరనేని సరోజినీ కనకాల నిర్మల, బోలగాని సత్యవతి, రాయపూడి సుశీల, ఆలేటి సావిత్రి, మల్లెబోయిన ధన, మంగ మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణం

చర్ల, డిసెంబర్ 17:(ప్రజా జ్యోతి ): చర్ల మండలంలో ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో చర్ల సూపర్ బజార్ గొల్ల కట్ట వద్ద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహం వద్ద హనుమాన్ చాలీసా పారాయణం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొల్ల కట్ట వాస్తవ్యులు తెల్ల మేకల శ్రీను వారి సతీమణి , గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పారాయణానికి విచ్చేసిన భక్తులందరూ భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసాని పఠించటం జరిగినది. ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం ఒకరి ఇంటి వద్ద హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం ని చేస్తున్నాము అని ఆంజనేయ స్వామి వారి విగ్రహం ఉన్న ప్రతి గ్రామంలో హనుమాన్ చాలీసా పారాయణం గ్రామస్తుల పెద్దలు భక్తులుసహాయ సహకారాలతో నిర్వహించాలని అనుకుంటున్నాము అని అందుకు గ్రామస్తుల అందరూ సహకారాలు అందిస్తారని కోరుతున్నాము అని అన్నారు



## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో చారిత్రాత్మక పుస్తకం ఆవిష్కరణ



కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 17, ప్రజా జ్యోతి నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో చారిత్రాత్మక పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ప్రముఖ రచయిత సయ్యద్ నషీర్ అహ్మద్ రచించిన "అల్లూరికి అండగా నిలిచిన ఫజుల్లా ఖాన్ – షేక్ మదీనా" అనే పరిశోధనాత్మక పుస్తకాన్ని బుధవారం పాల్వంచ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్ పాల్వంచలోని ఓ హోటల్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ చారిత్రాత్మక అంశాలతో కూడిన ఈ పుస్తకం పరిశోధకులకు, విద్యార్థులకు, భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు ఇలాంటి పుస్తకాలు సమాజానికి ఎంతో అవసరం అన్నారు, మహనీయుల జీవిత చరిత్రలను పుస్తక రూపంలో తీసుకువచ్చి వారి ధైర్యసాహసాలు, త్యాగాలను నేటితరానికి తెలియజేస్తున్న రచయిత సయ్యద్ నషీర్ అహ్మద్ సేవలు అభినందనీయమని అన్నారు ,గతంలో కూడా నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో "మహాత్మా గాంధీ ముస్లిం సహచరులు – అనుచరులు", "పండిత్ రామ్‌ప్రసాద్ బిస్మిల్ – అష్ఫాఖుల్లా ఖాన్", "ఆధునిక భారతదేశపు తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్" వంటి చారిత్రాత్మక పుస్తకాలను ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్, జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎండి. మంజూర్, పాల్వంచ కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బండి లక్ష్మణ్, పాండురంగాపురం పోస్టుమాస్టర్ బండి ఎల్లారావు, మలి దశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బుడగం నాగేశ్వరరావు, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దర్ భాష, మాజీ కౌన్సిలర్ ఎండి. ఆరిఫ్, న్యాయవాది ఎండి ఆసీం, నేతాజీ యువజన సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, జిల్లేపల్లి స్టాలిన్, ముగుది శ్రీరామ్, భద్రం, ఎండి.యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ పటిష్టమైన బందోబస్తు మధ్య కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ: జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 17, ప్రజా జ్యోతి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనల మేరకు జిల్లాలో నిర్వహించిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. పోలింగ్ పూర్తయిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ముందస్తుగా చేపట్టిన విస్తృత ఏర్పాట్లు, భద్రతా చర్యల కారణంగా పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని తెలిపారు, మూడో విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని అల్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీదేవిపల్లి, సుజాతానగర్, టేకులపల్లి, యెల్లందు మండలాలలో పోలింగ్ నిర్వహించబడిందనీ జిల్లాలో మొత్తం 1,75,074 మంది ఓటర్లు నమోదు కాగా, పోలింగ్ ముగిసే సమయానికి 1,48,230 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నార నీ అన్నారు ,దీంతో జిల్లాలో మొత్తం 84.67 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.పోలింగ్ ప్రారంభమైన ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారని తెలిపారు. ఉదయం 9.00 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 37,231 ఓట్లు పోలవగా , 21.27 శాతం పోలింగ్‌గా నమోదైందని, ఉదయం 11.00 గంటల వరకు 1,09,155 ఓట్లు పోలై 62.35 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు మొత్తం 1,41,176 ఓట్లు పోలై 80.64 శాతం పోలింగ్ నమోదు కాగా, క్లోజ్ ఆఫ్ పోలింగ్ సమయానికి మొత్తం 1,48,230 ఓట్లు పోలై 84.67 శాతం పోలింగ్‌తో ఎన్నికలు ముగిశాయని కలెక్టర్ వివరించారు.మండలాల వారీగా పోలింగ్ శాతం పరిశీలిస్తే అల్లపల్లి మండలంలో 88.09 శాతం, గుండాల మండలంలో 86.25 శాతం, జూలూరుపాడు మండలంలో 88.71 శాతం, లక్ష్మీదేవిపల్లి మండలంలో 80.86 శాతం, సుజాతానగర్ మండలంలో 89.32 శాతం, టేకులపల్లి మండలంలో 86.47 శాతం, యెల్లందు మండలంలో 80.65 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల సామగ్రి , బ్యాలెట్ పేపర్లను కట్టుదిట్టమైన భద్రత మధ్యగా సంబంధిత కౌంటింగ్ కేంద్రాలకు తరలించామని, ప్రస్తుతం కౌంటింగ్ ప్రక్రియ పోలీసు శాఖ, ఎన్నికల అధికారుల సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు మధ్య సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఉపయోగించిన ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, సంబంధిత రికార్డులు అన్నింటినీ నిబంధనల ప్రకారం సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.

## కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాలలో స్వర్ణోత్సవాలకు ఘన ఏర్పాట్లు

- ఈ నెల 28న 50 ఏళ్ల గోల్డెన్ జూబ్లీ వేడుకలు – ప్రారంభమైన సన్నాహక పనులు





పాల్వంచ(టౌన్),డిసెంబర్ 17(ప్రజా జ్యోతి): కిన్నెరసాని పరిధిలోని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాలలో ఈ నెల 28వ తేదీన జరగనున్న 50 ఏళ్ల స్వర్ణోత్సవ (గోల్డెన్ జూబ్లీ) వేడుకలకు సంబంధించి ఏర్పాట్ల పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా పాఠశాల భవనాలకు రంగులు వేయడం,ఆవరణ శుభ్రం చేయడం వంటి పనులను చేపట్టారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ తెలిపారు.భవనాలకు సున్నం వేయించేందుకు పూర్వ విద్యార్థులు మంజ్య గుగులోత్,గుగులోత్ కృష్ణ,మహేష్,రాణా ప్రతాప్‌లు సుమారు రూ.50,000 విరాళంగా అందించారని,ఇందుకు వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రౌండ్ క్లీనింగ్ పనుల కోసం పూర్వ విద్యార్థి,ప్రస్తుత అశ్వారావుపేట ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అయిన భూక్య కృష్ణ రూ.20,000 విరాళంగా అందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడ్డారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పూర్వ పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ ఖాదర్,రమేష్ రాథోడ్ మాట్లాడుతూ,పూర్వ విద్యార్థుల సహకారం వల్ల స్వర్ణోత్సవ ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.త్వరలో జరగబోయే ఈ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూక్య కృష్ణతో పాటు దారావత్ వెంకన్న,పీఈటీ నాగార్జున,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్‌ను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ (H-2843) ఖమ్మం జిల్లా నాయకులు



ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి ఖమ్మం జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ H-2843) ఖమ్మం జిల్లా నూతన కమిటీ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిశారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నేతృత్వంలో ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఎన్నికైన విషయాన్ని తెలియజేస్తూ, జిల్లా కలెక్టర్ కి నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు.అనంతరం ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయడం, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు, మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు తగిన ఎక్స్‌గ్రేషియా మంజూరు వంటి అంశాలపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ,ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలంటే జర్నలిస్టులకు భద్రతతో పాటు సంక్షేమం కూడా అవసరమని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమైతే పాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు మరింత చేరువగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జర్నలిస్టులు ప్రజలకు–ప్రభుత్వానికి మధ్య వారధులని పేర్కొన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,నిబంధనల మేరకు సాధ్యమైన పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో మీడియా సహకారం ఎల్లప్పుడూ అవసరమని ఆయన తెలిపారు.ఈ భేటీలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా సెక్రటరీ నానబాల రామకృష్ణ,కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్,మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వర రావు, (టీబీజేఏ) జిల్లా అధ్యక్షులు వీ. సామ్రాట్ గుప్తా,కార్యవర్గ సభ్యులు ఉపేంద్ర, శ్రీధర్,మధు, కే. నాగకృష్ణ,ఎం.కిరణ్,సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేశాడు గుండె పోటుతో మృతి చెందాడు

సత్తుపల్లి డిసెంబర్17(ప్రజా జ్యోతి) ఓటు వేశాడు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బేతుపల్లి గ్రామపంచాయతీలో బుధవారం చోటు చేసుకుంది.




కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం 3వ విడత స్థానిక ఎన్నికల సర్పంచి అభ్యర్థుల పోరు లో అదే గ్రామానికి చెందిన నాగుల వ ంచ స త ్యనారాయ ణ (72) అనే వ్యక్తి ఉదయం 08:00 గంటలకు ఓటు వేసి బయటకు వచ్చి నీర స ంగా ఉంది,కళ్ళు తిరుగుతున్నాయని కుర్చీలో కూర్చున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించినారు. మృతుడికి ఇద్దరు అబ్బాయిలు,ఒక అమ్మాయి భార్య కస్తూరిబాయి ఉన్నారు. చివరిసారి ఓటు వేసి మృతి చెందడంతో పంచాయతీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బీఆర్ఎస్ స్థానిక ప్రజాప్రతినిధులను అభినందించిన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్



ముదిగొండ డిసెంబర్ 17(ప్రజా జ్యోతి) ఇటీవల నూతనంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొందిన న్యూ లక్ష్మీపురం సర్పంచ్ ఎండి సలీమా మునిసా బేగం పండ్రేగుపల్లి సర్పంచ్ పాము స్వర్ణలతను మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులను జడ్పీ మాజీ చైర్మన్ రాజు అభినందించారు. ఈ సందర్భంగా న్యూ లక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన సభకు మండల కార్యదర్శి గడ్డం వెంకట్ అధ్యక్షత వహించారు. వారిని శాలువాలతో సన్మానించారు బీఆర్ఎస్ పార్టీకి విధేయులుగా పనిచేస్తూ పార్టీ పదవికి వన్నె తీసుకురావాలని అన్నారు 2029 లో గెలిచేది బీఆర్ఎస్ అధికారం లో కి వస్తుందన్నారు తొలుత గంధసిరి లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు సిపిఎం రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులతో కమలాపురంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన అనంతరం పెద్దమండలం గ్రామంలో సిపిఎం టిడిపి టిఆర్ఎస్ అభ్యర్థులతో పాటు పార్టీ నాయకులను కలిసి ఈ సందర్భంగా మనోధైర్యాన్ని ఇచ్చారు ఈయన వెంట మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ పార్టీ సీనియర్ నాయకులు బంకా మల్లయ్య పార్టీ మండల ర్ కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి గడ్డం వెంకట్ బీఆర్ఎస్ నాయకులు బత్తుల వీరారెడ్డి ఉప సర్పంచ్ లాలయ్య లక్ష్మీపురం సర్పంచ్ రమాదేవి పండ్రేగపల్లి ఉపసర్పంచ్ మంకెన నాగేశ్వరరావు పాము సిల్వరాజు ఓబిన బోయినఅయిన అమరయ్య నానా బాల కిరణ్ మాధవి మోర పాపరావు తదితరులు ఈయన వెంట ఉన్నారు. అనంతరం ఇటీవల జరిగిన ఘర్షణ్లో ధర్మనాయుడును పరామర్శించారు.

## రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ ని కలిసిన ముదిగొండ వార్డు సభ్యులు



ముదిగొండ డిసెంబర్ 17(ప్రజా జ్యోతి) సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా ని కలిసిన ముదిగొండ 14 వ వార్డు సభ్యుడు ఇరుకు శ్రీకాంత్ముదిగొండ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రావులపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముదిగొండ గ్రామంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో సిపిఎం పార్టీ మద్దతుతో 14 వ వార్డు సిపిఐ పార్టీ గెలుపొందిన విషయం మీకందరికీ తెలిసిందే రాష్ట్ర నాయకులు మౌలానా ని కలిసిన వారిలో ఇరుకు శ్రీకాంత్ 14 వ వార్డు నెంబరు రాపోలు మహేష్ అలుకుంట జాను అనుకుంటా శ్రీను రాజు సురేష్ పల్లపు శంకర్ తదితరులు ఉన్నారు.

## జర్మనీలో రాహుల్ పర్యటన

### మ్యూనిచ్‌లో బిఎండబ్ల్యూ ప్లాంట్ సందర్శన

### తయారీరంగం బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచన

బెర్లిన,డిసెంబర్17(ప్రజాజ్యోతి): జర్మనీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను రాహుల్ గాంధీ సందర్శించారు. అందులోని తాజా మోడల్ కార్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు.. ఎం సీరిస్, బీఎండబ్ల్యూ ఐఎస్3, రూల్స్ రాయిస్ తదితర వాహనాలను ఆయన పరిశీలించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తయారీ రంగంపై దృష్టి పెట్టాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ కేంద్ర వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేసి ఆయన.. కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉందన్నారు. తయారీ రంగం..



బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటిందని అభివర్ణించారు. కానీ విచారం ఏమింటే.. భారత్‌లో మాత్రం ఈ తయారీ రంగం అనేది తగ్గిపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాలంటే.. మనం మరిన్ని ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు.పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 15 నుంచి 20వ వరకు జర్మనీ రాజధాని బెర్లిన్ వేదికగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు.÷ాహుల్ చేస్తున్న ఈ పర్యటనపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఒక వైపు పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతుండగా.. ఆయన విదేశాలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించింది. దేనికి ప్రాధాన్యత ఇవ్వల్లో రాహుల్‌కు తెలియదని ఆ పార్టీ అభిప్రాయపడింది. అంతేకాదు.. లీడర్ ఆఫ్ పర్యటన్, లీడర్ ఆఫ్ పార్టీయింగ్ అని వ్యాఖ్యానించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఆయన పర్యటనపై బీజేపీ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించింది. బీజేపీ విమర్శలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ కాస్తా ఘాటుగా స్పందించారు. అయితే 2005లో అప్పటి యూపీయే ప్రభుత్వం.. జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. దీనికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెట్టింది. తాజాగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పేరును మార్చేసింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ చరిత్ర నుంచి గాంధీ, నెహ్రూల పాత్ర చెరిపేసే కుట్ర జరుగుతుందంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఇక పార్లమెంట్ శీతకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ సమావేశాల చివరి మూడు రోజులు సభ్యులంతా సభకు హాజరు కావాలంటూ ఇప్పటికే ఆ పార్టీ విప్ జారీ చేసింది. మరి ఆ జాబితాలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేరు లేక పోవడం గమనార్హం.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

### గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం

### తూప్రాన్ మండల సర్పంచ్‌లతో హరీష్ రావు

సిద్దిపేట,డిసెంబర్17(ప్రజాజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు.బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

## పాత సామాన్ల డింపింగ్ అగ్నికి ఆహుతి

సిద్దిపేట,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని ఓ పాత ఇనుప సామాన్ల డంపింగ్ యార్డులో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. డంపింగ్ యార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో.. రూ.లక్షల విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. నిల్వ ఉంచిన ప్లాస్టిక్ వస్తువులకు మంటలు అంటుకొని క్షణాల్లో ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ÷ర్ఇరజిన్లతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్‌పై విచారణ

మొదటిపేజీ తరువాయి..

ఆదేశించింది. పిటిషనర్ల న్యాయవాదులు మూడు రోజులు పొడిగించాలని కోరగా, డెడ్‌లైన్ దగ్గరపడటంతో రెండు రోజులు సరిపోతాయని హైకోర్టు పేర్కొంది. అదనంగా, వార్డుల వారీగా జనాభా సంఖ్యతో పాటు మ్యాప్‌లను 24 గంటల్లోపు పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని జీహెచ్ఎంసీకి ఆదేశించింది. ఇది ప్రజలు అభ్యంతరాలు సమర్పించడానికి సహాయపడుతుందని కోర్టు అభిప్రాయపడింది. సెన్సస్ కమిషనర్ ఇచ్చిన డిసెంబర్ 31 డెడ్‌లైన్ గురించి అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించి 150 నుంచి 300 వార్డులకు పెంచుతూ డిసెంబర్ 9న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయింది. దీనిపై వెల్లువలా అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. పక్రియలో పారదర్శకత లేకపోవడం, సరిహద్దులు అశాస్త్రీయంగా ఉండటం వంటి ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆదేశాలతో డీలిమిటేషన్ పక్రియ మరింత పారదర్శకంగా సాగే అవకాశం ఉంది. ప్రజలు తమ అభ్యంతరాలు సమర్పించుకోవడానికి అదనపు సమయం లభించింది. ముఖ్యంగా అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ స్థానాలు, మున్సిపల్ వార్డులు వంటి ఎన్నికల యూనిట్ల సరిహద్దులను జనాభా మార్పుల ఆధారంగా సర్దుబాటు చేయడం చేస్తారు. జనాభా పెరిగితే లేదా తగ్గితే, ప్రతి ఎన్నికల ప్రాంతంలో ఓటర్ల సంఖ్య సమానంగా ఉండేలా చూడటం,ఒక వార్డులో జనాభా చాలా పెరిగితే, దాన్ని రెండు వార్డులుగా విభజించి సరిహద్దులు మార్చడం చేస్తారు.



# ఆధారాల్లేవు..

మొదటిపేజీ తరువాయి..


విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గురువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్‌లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.



# సొంత గడ్డపై ఉన్నట్లుంది

మొదటిపేజీ తరువాయి..

రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు.
ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.



## పంచాయితీ ఎన్నికల్లో సింబల్ ఉంటే దుమ్ము రేగేది


మహబూబ్‌నగర్,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి): రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఈ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని మండిపడ్డారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు మెంబర్లను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన సన్మానించారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు కాంగ్రెస్ పార్టీ ఒకటి, రెండు మించి సర్పంచ్ స్థానాలను గెలవ లేదన్నారు. తమ పార్టీ అభ్యర్థులకు సింబల్ ఉంటే అధిక స్థానాలు కైవసం చేసుకునే వాళ్లమని చెప్పారు. గ్రామాలకు వచ్చే నిధులు ఎవ్వరు ఆపలేరని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యే సరికి.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు బెదిరింపులకు దిగారన్నారు. ఎమ్మెల్యేలు చెప్పే మాటలు అబద్ధమని పేర్కొన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ సర్పంచ్‌లు గెలుపొందిన గ్రామాలకు నిధులు ఇవ్వకుండా ఆ ఊర్లోకి ఎమ్మెల్యేలు అడుగు పెట్టగలరా? అంటూ ప్రశ్నించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ సత్తా చాటాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. గెలిచే అభ్యర్థులను బరిలో నిలబెట్టి కలిసికట్టుగా పని చేద్దామని పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.
ఈ జిల్లాకు రెండేళ్లలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదంటూ పెదవి విరిచారు. మన జిల్లాకు అన్నం పెట్టేది పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ అని గుర్తు చేశారు. గత రెండేళ్లుగా ఈ ప్రాజెక్టును నిలిపేశావరంటూ రేవంత్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు.ఈ సన్మాన సభకు భారీ ఎత్తున కేడర్ రావడం బట్టి చూస్తే.. బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం రాబోతుందనడానికి ఇదే నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సభకు వచ్చిన క్యాడర్‌ను చూస్తే.. తన కడుపు నిండిపోయిందని చెప్పారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు మెంబర్లు, సర్పంచ్‌లకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఓటమి పాలైన అభ్యర్థులు ఎవ్వరూ బాధపడ వద్దంటూ సూచించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మీరే సర్పంచ్‌లుగా ఉంటారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎవ్వరు సంతోషంగా లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను ముఖ్యమంత్రి అవుతానంటే.. జిల్లాలోని మొత్తం 12 స్థానాలను నుంచి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని గుర్తు చేశారు. కానీ ఈ జిల్లాకు సీఎం రేవంత్ చేసిందేమీ లేదన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ ముందుకు కదలడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో పని చేసినట్టుగానే అసెంబ్లీ ఎన్నికల్లో పని చేయాల్సి ఉందంటూ కేడర్‌కు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి అన్ని విధాలా కృషి చేద్దామని పార్టీ నేతలకు ఆయన సూచించారు.



## ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

మొదటిపేజీ తరువాయి..

రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. నగర వాసులు ఆందోళనలు చేపడుతున్నారు. ఇంకోవైపు పార్లమెంట్ వేదికగా విపక్ష నాయకులు కూడా పోరాటం చేస్తున్నారు. అయినా కూడా సమస్యకు పరిష్కారం దొరకడం



లేదు. తాజాగా ఈ వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా సీరియస్ అయింది. కాలుష్యాన్ని నియంత్రించడానికి అధికారులు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు పూర్తిగా విఫలమయ్యాయంటూ మందలించింది. టోల్ ప్లాజాల దగ్గర ట్రాఫిక్ రద్దీ, పెరుగుతున్న వాయు కాలుష్యానికి తీవ్రమైన ఆందోళన కలిగించే అంశాలుగా పేర్కొంది. తక్షణమే టోల్ ప్లాజాలను మూసేయాలని ఆదేశించింది. తాత్కాలిక నష్టాలను పౌర సంస్థతో భర్తీ చేసుకోవచ్చని సూచించింది. కాలుష్య నియంత్రణ కోసం తాత్కాలిక లేదా స్వల్ప కాలిక చర్యలు కాకుండా దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడం, ఆన్‌లైన్ తరగతులను అనుమతించడంపై సవాళ్లు సహా పిల్లలపై కాలుష్యం ప్రభావంపై దాఖలైన పిటిషన్లను విచారించిన కోర్టు.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఇటువంటి చర్యలు తాత్కాలిక ఉపశమనం కల్పించడానికి ఉద్దేశించిన మధ్యంతర విధాన నిర్ణయాలు అని పేర్కొంది. శీతాకాలంలో పాఠశాలలు 10 నుంచి 15 రోజులు మూసివేయబడతాయని ధర్మాసనం తెలిపింది. ఏ కారణంతోనైనా ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి మాట్లాడుతూ.. పాత వాహనాలు కాలుష్య స్థాయిలను మరింత దిగజారుస్తున్నాయని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. శీతాకాలం కావడంతో ఢిల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తలెత్తింది. గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు పలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య కట్టడికి ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని అన్ని సంస్థలకు 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌ను తప్పనిసరి చేసింది. ఢిల్లీ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తప్పనిసరిగా 50 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతిలో పనిచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తామని కూడా హెచ్చరించింది. అంతేకాదు, కాలుష్య నిరోధక ఆంక్షల కారణంగా పని కోల్పోయిన రిజిస్టర్డ్ నిర్మాణ కార్మికులకు రూ. 10,000 పరిహారం అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాజధాని ఢిల్లీలో కాలుష్యం కట్టడిపై అక్కడి ట్రిపుల్ ఇంజిన్ సర్కారు చేతులెత్తేసింది. రోజురోజుకూ దిగజారుతున్న కాలుష్య ప్రమాణాలపై బీజేపీ మంత్రి మంజీందర్ సింగ్ మంగళవారం ప్రజలకు క్షమాపణ చెప్పారు. కాలుష్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని అంగీకరించిన ఆయన, ఆ తప్పునకు మాత్రం మునుపటి ఆప్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కేవలం 9,10 నెలల్లో కాలుష్య స్థాయిని తగ్గించడం సాధ్యం కాదన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967